# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29, జూన్ 2025 | 16 పేజీలు




# పసుపు రైతుల్లో.. సంతోషం

దేశంలో మొదటిసారి పసుపు బోర్డు నిజామా బాద్ జిల్లాలో ఏర్పాటు

నేడు నిజాంబాద్ జిల్లాకు కేంద్రమంత్రి అమీషా రాక

ఇందూరులో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభించనున్న వైనం

మాజీ మంత్రి డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న అమిత్ షా

రైతు మహా సమ్మేళనం బహిరంగ సభ

పాల్గొననున్న 30 వేల మంది పైన రైతులు

హాజరుకానున్న కేంద్ర మంత్రులు

## పసుపు బోర్డు ఏర్పాటుతో రైతుల జీవితాల్లో వెలుగులు



2 లో..

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

దేశంలోనే మొదటిసారి గా జాతీయ పశు బోర్డు నిజాంబాద్ జిల్లాలో ఏర్పాటు చేయడంతో రైతులలో సంతోషంతో పాటు, పసుపు రైతుల జీవితాలలో వెలుగులు నింద నున్నాయి .గతంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తనను ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు నిజాంబాద్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు ధ్రువ పత్రాన్ని కూడా రాసి ఇచ్చాడు. తను వాగ్దానం చేసిన విధంగానే కేంద్ర ంలో ప్రధానమంత్రి మోడీతో పాటు ఇతా ర మంత్రులు ఉత్తర తెలంగాణలో పసుపు పసుపు ఉత్పత్తి సాగు ఎక్కువగా ఉన్నదని పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని తెలుపడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించి నిజామాబాదులో జాతీయ పశుపూ బోర్డు ను ఏర్పాటు చేయడానికి సానుకూలంగా స్పందించడంతోపాటు, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి గత సంవత్సరం క్రితమే పసుపు బోర్డు ఏర్పాటు పై స్థల సేకరణ చేయడంతో పాటు కార్యాలయాలను నెలకొల్పారు. అందులో భాగంగానే





2వ పేజీలో...

# మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

## ఎరువులు, విత్తనాల సరఫరా పట్ల రైతులు ఆందోళన చెందవద్దు

## ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త

మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలని రాష్ట్ర ఐ.టి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.శనివారం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి శివ కిరణ్ గార్డెన్స్ లో 4 మండలాల అధికారులతో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ, పౌరసరఫరాల శాఖ, సింగరేణి , జాతీయ రహదారుల భూ సేకరణ, వైద్య శాఖ, మిషన్ భగీరథ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యా శాఖ, నీటిపారుదల శాఖ పని తీరు సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూమంథని ప్రాంతంలో రైతులకు ఎరువులు విత్తనాలు స్టాక్ కొరత ఉందని దుష్ప్రచారం జరుగుతుందని, మన దగ్గర అవసరానికి మించి స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉందని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను, పీక్ డిమాండ్ దృష్టిలో ఉంచుకొని మంథని ప్రాంతంలో అవసరమైన సబ్ స్టేషన్, అదనపు విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గంగదేవిపల్లి లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వారం రోజులలో




## పసుపు రైతుల్లో సంతోషం...

(మొదటి పేజీ తరువాయి..)

ఈనెల 29న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదగా జాతీయ పశు బోర్డు కార్యాలయాన్ని ప్రారంబించనున్నారు. అనంతరం, ఇందూరులో రైతు మహా సమ్మేళన బహిరంగ సభను సుమారు 30 వేల మంది రైతులతో నిర్వహించనున్నారు. అంతకుముందు తెలంగాణ రాజకీయాలలో ప్రత్యేకత సంచరించుకున్న ఎంపీ అరవిందు తండ్రి మాజీ మంత్రి డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. కాగా తెలంగాణలో లోని ఉత్తర తెలంగాణ జిల్లాలో రైతులు పశువు పంటను అధికంగా సాగు చేసి పశుపూను ఎక్కువ దిగుబడి తీయనున్నారు. కాగా ఉత్తర తెలంగాణలోని నిజామాబాదులో సుమారు 25 వేల ఎకరాలలో పసుపు పంట సాగు చేయగా జగిత్యాల జిల్లాలో పదివేల ఎకరాల వరకు సాగు చేస్తుంటారు అంతేకాకుండా నిర్మల్, అదిలాబాద్, సిరిసిల్ల, కామారెడ్డి, పెద్దపెల్లి, కరీంనగర్, సిద్దిపేట తదితర జిల్లాలలో రైతులు పసుపు సాగు ఎక్కువగా చేయనున్నారు. గతంలో జగిత్యాల జిల్లాలో పశువు పంట 30 వేల పైన ఎకరాల్లో సాగు చేస్తుండగా ఓ సంవత్సరం ఎక్కువ రేటు ఒక సంవత్సరం తక్కువ రేటు ధర పలకడంతో రైతును పసుపు సాగు చేయడం కొద్ది కొద్దిగా తగ్గించారు. ఇప్పుడు నిజాంబాద్ పార్లమెంటు పరిధి లోని నిజాంబాద్ జిల్లాలో జాతీయ పశువు బోర్డు ఏర్పాటు చేయడంతో ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్ జగిత్యాల నిర్మల్ జిల్లాతో పాటు పలు జిల్లాల పసుపు పండించే రైతులు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు పసుపు పంటను అధికంగా సాగు చేయడానికి సిద్ధపడ్డారు అంతేకాకుండా గతంలో మొక్కజొన్న తో పాటు పసుపును ఉత్తర తెలంగాణలో ఎక్కువగా సాగు చేస్తుండగా పసుపు అమ్మ కాలకై రైతులు ఇబ్బందులు పడడంతో వారి సాగు పైన ముగ్గ చూపారు. నేడు నిజాంబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతో మళ్ళీ ఉత్తర తెలంగాణ జిల్లాలో పసుపు సాగు చేయడం తో పాటు వరి సాగు రైతులు తగ్గించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నిజాంబాద్ జిల్లాలో జాతీయ బస్సు బోర్డు ఏర్పాటు చేయడంతో ఈ సంవత్సరం అనేక మంది రైతులు ఉత్తర తెలంగాణ జిల్లాలో అధిక మొత్తంలోనే పసుపు పంటను సాగు చేశారు.

నిజాంబాద్ జిల్లాలో జాతీయ పశు బోర్డును ఏర్పాటు చేయడంతో ఉత్తర తెలంగాణలోని పశువు పండించే రైతులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు పసుపు రైతుల జీవితాలలో వెలుగులు నిండా నున్నాయని పసుపు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా నిజామాబాదులో ఈనెల 29 ఆదివారం పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభానికి కేంద్ర మంత్రి అమిత్ షా తో పాటు కేంద్ర మంత్రులు పియూస్ గోయల్ ,కిషన్ రెడ్డి బండి సంజయ్ పలువురు ఎంపీలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

## మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

శంకుస్థాపన చేయాలని, మచ్చుపేట లో 132 కేవి సబ్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మంథని పట్టణంలో విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు జరుగుతుందని, దీనిని వెంటనే ఎస్ఈ ప్రత్యేకంగా సమీక్షించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి సబ్ స్టేషన్ వారిగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా పరిష్కరించాలని, రాబోయే 3 నెలల పాటు విద్యుత్ సరఫరా చాలా కీలకమని, అధికారులు అప్రమత్తం ఉండాలని మంత్రి తెలిపారు.సన్న బియ్యం సరఫరాకు సంబంధించి ప్రజలలో స్పందన తెలుసుకోవాలని అన్నారు. మంథని పరిధిలో నూతనంగా 1417 రేషన్ కార్డులు జారీ చేశామని, 12 వేల 559 సభ్యులకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు రేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ఎక్కడ కోతలకు ఆస్కారం ఉండడానికి వీలు లేదని అన్నారు. మంథని ప్రాంతంలో పైలేట్ ప్రాజెక్టు క్రింద రేషన్ షాపు వద్ద చిన్న సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. రేషన్ షాపు లకు ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని అన్నారు. మంథని ఆసుపత్రికి వచ్చే రోగులను అధికంగా గోదావరిఖని, పెద్దపల్లి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ పద్ధతి వెంటనే మార్చుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులను తప్పనిసరిగా అటెండ్ కావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంథని ఆసుపత్రిలో బయో మెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. ఆసుపత్రి పని తీరు పై ప్రత్యేకంగా వచ్చే నెల సమావేశం ఉంటుందని , పని తీరు ఇంప్రూవ్ కావాలని అన్నారు. మంథని ప్రాంతంలో వైద్య శాఖ పరిధిలో సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి డి.ఎం.హెచ్.ఓ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని పరికరాలు, సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. మంథని పట్టణ ప్రజలకు త్రాగు నీటి సరఫరా స్థిరికరణ చేసేందుకు మిషన్ భగీరథ తో పాటు పాత వ్యవస్థ పునరుద్ధరణకు ప్రతిపాదనలు వారం రోజులలో అందించాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో త్రాగునీటి సరఫరా కోసం ఉన్న పాత స్కీం పునరుద్ధరణకు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. మంథని ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలని, రాబోయే నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా ఉపాధి హామీ పనుల క్రింద కాల్వల డీ సిల్టింగ్ జరగాలని అన్నారు. మంథని ప్రాంతంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల డిపిఆర్ పూర్తి చేయాలని అన్నారు. అటవీ అనుమతుల మంజూరు ప్రక్రియ, ప్రాజెక్టు డిపిఆర్ రూపకల్పన సమాంతరంగా జరగాలని అన్నారు. పోడు భూముల పట్టాలు ఉన్న రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎక్కడా కొత్తగా అటవీ నరికివేత జర్గకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నూతన బస్సు రూటు కనీసం 10 రోజులు నడపాలని అన్నారు. మంథని డిపో బస్టాండ్ ఆధునీకరణ పనులు ప్రారంభించాలని, త్వరలోనే రవాణా శాఖ మంత్రి చే శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో సిమెంట్, స్టీల్, ఇటుక ధరలు పెరగకుండా చూడాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీల ద్వారా వ్యాపారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలో ఏ.సి.డి.పి క్రింద పంచాయతీ రాజ్, ఆర్ !! బీ క్రింద మంజూరు చేసిన పనుల పురోగతి వివరాలు వారం నాటికి తయారు చేసి అందించాలని అన్నారు. అంతకుముందు రామగిరి, ముత్తారం, మంథని, మండలాలకు సంబంధించి 4 కోట్ల విలువ గల కళ్యాణ లక్షి ్మ, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్ టి ఏ సభ్యుడు మంథని సురేష్ , విద్యుత్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు శశిభూషణ్ కాచే తో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశసంపదను కొల్లగొడుతున్న బిజేపీ

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి**

**19 మందితో నూతన వ్యకాసా కమిటీ**

చింతకాని, ప్రభాతవార్త

దేశ సంపదను బిజేపీ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేస్తోందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి వివ ర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల మహాసభ శనివారం రామకృష్ణాపురం గ్రామంలో పెరిక ప్రభాకర్ నగర్ నందు మార్గం శ్రీను గోగుల ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని బడుగు బలహీన వర్గాల విడుత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఉపాధి హామీ పథకాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు అరికట్టలేని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అధిపతులకు లక్షల కోట్లు ఖర్చు పెడుతుందని లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దు చేస్తుందని ఆయన విమర్శించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడుగా వేముల జానకిరాములు , కార్యదర్శి గా గోగుల ఆదినారాయణ తో పాటు 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.మహాసభ ప్రారంభ సూచికగా పగిడిపల్లి ఏసు పతాకావిష్కరణ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, పగిడిపల్లి ఏసు, కూచిపూడి రవి,రాసాల మోహన్ రావు దూసరి శ్రీరాములు పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం వ్యవసాయ రంగం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఎరువుల, విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు**

**ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగును ప్రోత్సహించాలి**

**ప్రతి ఏ.ఈ.ఓ. పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు**

**ఎరువుల వాడకం తగ్గేలా రైతులకు అవగాహన కల్పించాలి**

**వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, బ్యూరో జూన్ 28: ప్రభాతవార్త

రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షి ంచారు.వ్యవసాయ సాగు, ఎరువులు, విత్తనాల లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, పంటల మార్పిడి విధానం అమలు వంటి కార్యక్రమాల్లో మన జిల్లా, రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేయాలని సూచించారు.ఎరువులు, విత్తనాల లభ్యత పట్ల ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత చాలా కీలకంగా పరిగణించాలని, ఎక్కడ కల్తీ విత్తనాలు విక్రయం జరగకూడదనీ, ఎరువులు, విత్తనాల లభ్యత లేక రైతులు లైన్ లో ఉన్నారు అనే మాట ఖమ్మం జిల్లాలో రావడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు తన పరిధిలోని రైతుల గురించి సంపూర్ణ సమాచారం ఉండాలని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసి, వ్యవసాయ రంగ ప్రాధాన్యతను తెలి యజేసిందని, ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్ లభ్యత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ కావాలని అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల విలువ చేసే ఆయిల్ పామ్ దిగుబడి చేసుకుంటున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ఎక్కువ మొత్తంలో విస్తరించాలని అన్నారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష ్యం చేరుకోవాలని, ప్రతి క్లస్టర్ కు ఒకే రకమైన లక్ష్యాలు కాకుండా స్థానిక పరిస్థితుల కనుగుణంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తనకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వరి పంట వైపు మాత్రమే రైతు మొగ్గు చూపకుండా లాభసాటి పంటల సాగు జరిగేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుండి, రైతు వాటా డీడీలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన మంజూరు పత్రాల జారీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా వ్యవసాయం సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో ఎరువుల వినియోగం తగ్గించడం, నేచురల్ ఫార్మింగ్ పెంచడం, సాగు దిగుబడి పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించి రైతులకు తరచూ అవగాహన కల్పించాలని అన్నారు. పొలం మధ్యలో ఫిష్ పాండ్ అభివృద్ధి చేయడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు వివరించాలని అన్నారు. ప్రతి ఇంచ్ భూమి పూర్తి స్థాయిలో వాడుతూ రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేచురల్ ఫార్మింగ్ జరిగే పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. జిల్లాలో ఇతర రైతులకు కూడా నేచురల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేచురల్ ఫార్మింగ్ చేసే రైతులతో సాధారణ రైతులకు అవగాహన కల్పన కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇంచార్జ్ జిల్లా ఉద్యానవన అధికారి ముత్యాలు, కూసుమంచి, వైరా, ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, మధిర ఏడిఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారిణి అనిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం

**-ఆపరేషన్ ముస్కాన్ II కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**
**-చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు**
**-జిల్లా ఎస్పీ బి గీతే మహేష్**

సిరిసిల్ల టౌన్-ప్రభాతవార్త:

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం జులై 01 నుండి 31తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్11కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అధికారులకు ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ 11కార్యక్రమంలో భాగంగా శనివారం వివిధ శాఖల అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ బి11లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు .ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని,క్షణికావేశంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని అన్నారు .ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. సిరిసిల్ల,వేములవాడ డివిజన్ స్థాయిలో ఒక ఎస్.ఐ మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ



డిపార్ట్మెంట్ అధికారులతో ఏర్పాటు చేసిన రెండు టీమ్స్ జిల్లాలో పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న వలు పరిశ్రమలు,హోటల్స్,వ్యాపార సముదాయాలు, గోదాములు,మెకానిక్ షాపులు,హోటల్స్, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలన్నారు.ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం తెలపాలని విజ్ఞప్తి చేశారు. 18సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయుస్తున్న వారిపై 2024 సంవత్సరంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ లో 21 మందిపై క్రిమినల్ కేసులు,ఈ సంవత్సరం జనవరిలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో 08 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల వెంకటేశ్వర్లు,లక్ష్మీ మరాజం, శేషాద్రి, సి.ఐ లు నటేష్, నాగేశ్వరరావు,అసిస్టెంట్ లేబర్ అధికారి నజీర్ హమ్మద్, మెడికల్ !!హెల్త్ నుండి డాక్టర్ నయుమ్ జహా, విద్య శాఖ నుండి కోర్డినేటర్ సతీష్ కుమార్,షీ టీం ఏ ఏఎస్ఐ ప్రమీల,పోలీస్ అధికారులు,సిబ్బంది

## వరుస వ్యవసాయ విద్యుత్ మోటార్ల దొంగతనాలు

**-ఆందోళనలో రైతులు**

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని గోపాల్ రావు పేట గ్రామ శివారులో గల వ్యవసాయ పొలాల వద్ద రైతు శేఖర్ అత్తినేని గంగాధర్, దావ శంకర్ ,అత్తినేని గంగన్న, కొల్లూరి రవీందర్ అనే రైతులకు చెందిన 5 వ్యవసాయ విద్యుత్ మోటార్లను గుర్తు తెలి యని దొంగలు శుక్రవారం రాత్రి సమయంలో దొంగతనానికి పాల్ప డ్డట్లు భాధిత రైతులు తెలిపారు. పొలాల కు విత్తనాలు పెట్టి నార్లు వేసే సమయం కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు విద్యుత్ మోటార్లు ఎత్తు కెళ్లడం తో నీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు భాధిత రైతులు శనివారం జగిత్యాల రూరల్ పోలీస్ లకు ఫిర్యాదు చేయడం జరిగింది

## వైద్యం వికటించి చిన్నారి మృతి

చందుర్తి,జూన్ 28: ప్రభాతవార్త:



ఆర్ఎంపీ వైద్యం వికటించి ఓ చిన్నారి మృతి చెందింది, చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం కోనరావుపేట మండలం బావు సాయిపేట గ్రామానికి చెందిన కదురిక సరితరమేష్ ల కూతురు మహల (8) ఇటీవల అమ్మమ్మ ఊరైన చందుర్తి మండలం కిష్టంపేట వచ్చింది.ఈ నెల 19న తేలు కుట్టిందని జోగాపూర్ కు చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు సంజీవ్ ను సాంప్రదించారు. ఆర్ఎంపి వైద్యుడు రెండు ఇంజక్షన్లు ఇచ్చి నయమవుతుందని ఇంటికి వెళ్ళిపోయాడు.మరుసటి రోజు ఉదయం చిన్నారి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. దీంతో వేములవాడ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గత వారం రోజులుగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందింది,ఈనెల 25న బాలిక తల్లి సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్ఎంపి వైద్యుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జిల్లెల రమేష్ వెల్లడించారు.

## మట్టి మాఫియాపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**-రాత్రిపూట మట్టి, మొరము అక్రమ రవాణా**
**-పది టిప్పర్లు, రెండు హిటాచి జెసిబిలు,ఒక కారు పట్టివేత**
**-వేములవాడ అర్బన్ మండలం పాత కోడుముంజ రామప్ప ఆలయం సమీపంలో మట్టి తవ్వకాలు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

రాత్రిపూట యధేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టి రవాణాపై టాస్క్ఫోర్స్ వేములవాడ పట్టణ పోలీసులు పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు. వేములవాడ అర్బన్ మండలంలోని పాత కోడుముంజ గ్రామ శివారులో రామప్ప ఆలయం వద్ద మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు గుట్టుచప్పుడు కావడంతో, జిల్లా ఎస్పీ ఆదేశాలతో టాస్క్ఫోర్స్ సీఐ నటేష్ పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ దాడిలో మొత్తం పది టిప్పర్లతో పాటు రెండు హిటాచి జెసిబిలు,ఒక కారు స్వాధీనం చేసుకున్నారు.మట్టి తరలిస్తున్న ఉత్తమ్ కరుణాకర్,భువనగిరి మహేష్,లంబ ప్రశాంత్ లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారుఅనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వుతూ తరలిస్తున్న అక్రమ రవాణా దారులు పోలీసులకు పట్టు పడడంతో, మట్టి మాఫియాలో ఆందోళన మొదలైంది. అక్రమంగా మట్టిని తరలిస్తూ పర్యావరణానికి భంగం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బి గీతే హెచ్చరించారు. జిల్లాలో మట్టి రవాణా పేరుతో ప్రభుత్వ సంపదను దోచుకుంటున్న వారి మీద దర్యాప్తు కొనసాగుతోంది. ఇలాంటి చర్యలతో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట పడుతుందన్న ఆశ ప్రజల్లో వ్యక్తమవుతోంది.





## నేరాలు-దారుణాలు

## ఏసీబీ వలలో ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు

**5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడిన వైనం**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఏసీబీ వలలో ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు 5 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కథనం మేరకు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఆర్నకొండ ప్రసాద్ బస్టాండ్ వెనక సమీపంలో నూతనంగా గృహ నిర్మాణం చేసుకున్నాడు. గత ఏడాది నుండి ఇంటి నంబర్ కొరకు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు. ఉద్యోగులు సీనియర్ అసిస్టెంట్ వినోద్, బిల్ కలెక్టర్ విజయ్ లు 10 వేలు లంచం డిమాండ్ చేయగా 5 వేలకు ఒప్పుకున్నారు. పట్టణంలోని స్థానిక పూసాల రోడ్లో గల డిజిటల్ ఫోటో స్టూడియోలో బాధితుడు ప్రసాద్ మున్సిపల్ ఉద్యోగులు వినోద్, విజయ్ లకు 5 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అక్కడినుండి వారిని మున్సిపల్ కార్యాలయానికి తీసుకొచ్చి కార్యాలయంలో విచారించారు. కార్యాలయంలోని పలు రికార్డులను ఏసీబీ అధికారులు పరిశీలించారు. పట్టుబడిన ఉద్యోగులను అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పనుల నిమిత్తం వివిధ కార్యాలయకు వెళ్లే ప్రజలు అధికారులకు, ఎవ్వరికీ లంచం ఇవ్వద్దని ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్1064 కు లేదా ఏసీబీ డి.ఎస్.పి కరీంనగర్ కార్యాలయ నంబర్ 9154388954 కు ఫోన్ ద్వారా తెలపాలని సూచించారు. దాడుల్లో ఏసీబీ సీఐ లు కృష్ణ కుమార్, పున్నం చందర్, తిరుపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తేలు కాటుతో ఎనిమిది సంవత్సరాల బాలిక మృతి

**-ఆర్ఎంపి వైద్యం వికటించడంతోనే మృతి చెందిందని తల్లిదండ్రుల ఆరోపణ**
**-వేములవాడ ఏరియా ఆసుపత్రిలో బాలిక మృతదేహాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో వైద్యం వికటించి ఓ ఎనిమిదేళ్ల బాలిక మృతిచెందిన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. గ్రామానికి చెందిన కుదురిక మహాళ (8) అనే చిన్నారి ఈ నెల 19న తేలు కాటుకు గురైనట్టు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. బాలిక ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో తల్లిదండ్రులు గ్రామంలోని ఆర్.ఎం.పీ డాక్టర్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన వెంటనే వచ్చి బాలికకు రెండు కాళ్లలో రెండు ఇంజెక్షన్లు వేశారు. "ఏమీ కాదు, త్వరలో నయం అవుతుంది" అంటూ ఆర్.ఎం.పి డాక్టర్ వెళ్లిపోయినట్టు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. అయితే, మరుసటి రోజు ఉదయం మహాళ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వైద్యం చేసిన ఆర్ఎంపి డాక్టర్ సూచన మేరకు ఆమెను వేములవాడలోని ఓ పిల్లల ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితిని గమనించి, నాడీ వ్యవస్థ బలహీనమైందని గుర్తించారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం కరీంనగర్లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించారు. ప్రతిమ ఆసుపత్రిలో మహాళను వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించినప్పటికీ, ఆరోగ్యం క్షీ ణించి శనివారం ఉదయం మృతి చెందినట్టు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య వేములవాడ ఏరియా ఆసుపత్రిలో బాలిక మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆయన వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ ఉన్నారు. ఆర్.ఎం.పి డాక్టర్ నిర్లక్ష్యమే బాలిక మృతికి కారణమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యను అందిస్తాం

### విద్యుత్ షాక్ కు మృతి చెందిన, గురైన వారికి పరిహారం అందజేత ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**కోరుట్ల, ప్రభాతవార్త :** కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మొదటి సారి కోరుట్ల నియోజకవర్గనికి విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. ముందుగా సాయిబాబా ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇటీవల వినాయక విగ్రహ తయారీ కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందగా వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలిసి పంపిణీ చేశారు. అనంతరం కల్లూరు రోడ్ వద్ద గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన మొదట సారీ కోరుట్ల నియోజకవర్గనికి వచ్చిన నాకు ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇటీవల వినాయక విగ్రహ తయారీ కేంద్రంలో ప్రమాదవశాత్తు విద్యుత్ఘాతంతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉండే విధంగా 5 లక్షల చొప్పున ప్రభుత్వం తరపున మంజూరు అయిన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అంద జేయడం జరిగిందనీ, ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగతా కార్మికుల ఆరోగ్య పరిస్థితి గురించి కూడా అడిగి తెలుసు కున్నా మన్నారు. సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని, జిల్లాలో విద్య పరంగా స్కూల్ లో మౌలిక వసతులు కల్పన, పక్క భవనాల ఏర్పాటు, టాయిలెట్లు ఏర్పాటు, మెనూ ప్రకారం భోజన సదుపాయం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందన్నారు. పార్టీ కొరకు కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ కాపాడు కుంటుందని, వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## సాధారణ ప్రసవానికే మొగ్గు చూపాలి

### జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి



**.కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని, అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భిణీ మహిళలకు సేవలు ఏ విధంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పి హెచ్ సి ల వైద్యులు, ఆశవర్కర్,ఏ ఎన్ ఎం , సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు.102 సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకున్నారు. సమీక్ష సమావేశం నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు విజయలక్ష్మి ్మ సూపర్వైసర్ ధనుంజయ్, ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్,ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ షాపును తనిఖీ చేసిన డిటిసిఎస్



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని అంబేద్కర్ యువత సొసైటీ, అర్బన్ కాలనీలోని రేషన్ షాపులను జిల్లా పౌర సరఫరాల అధికారి ఉమాపతి శనివారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలోని స్టాకును పరిశీలించి, త్వరితగతిన రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. వినియోగదారులకు సక్రమంగా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని, నిరక్ష ్యంల్లి వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పౌర సరఫరాల, రెవెన్యూ అధికారులు న్నారు.

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

### కోరుట్లలో మెగా జాబ్ మేళా
### కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**కోరుట్ల, ప్రభాతవార్త :** దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. కోరుట్లలోని కటకం సంగయ్య ఫంక్షన్ హల్ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలన్నారు. ఈ మెగా జాబ్ మేళా లో 1756 మంది విద్యార్థులు పాల్గొనగా, 556 మంది కోరుట్ల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. తెలంగాణలో యువతరం గళం ఎత్తితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. కొత్త తరం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించేలా ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు.యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, తమ స్కిల్స్ ను ఉపయోగించి దేశ పునర్నిర్మాణానికి అవసరమైన మేధోసంపత్తిని పెంపొందించుకోవాలన్నారు. జాబ్ ప్రొఫైల్స్ రోజురోజుకు మారిపోతున్నాయని, కృత్రిమ మేదస్సు ద్వారా సరికొత్త ప్రపంచం ఆవిష్కరణం కానుందన్నా రు. 30 ఏళ్ల క్రితం చైనా, ఇండియా స్థూల ఉత్పత్తిలో తలసరి ఆదాయంలో సరి సమానంగా ఉండేవని, కాలక్రమమైన చైనా అభివృద్ధి చెందిన దేశంగా వృద్ధి సాధించిందన్నారు.భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు విద్య ,వైజ్ఞానిక, ఉద్యోగ రంగాల్లో రాణించాలన్నారు. జాబ్ మేళాలో ఏ ఉద్యోగం సాధించిన జాయిన్ కావాలని, హైదరాబాదులో మహిళలకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని సాయం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ గారు హామీ ఇచ్చారు. 75 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి కేటగిర్లవారీగా నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఐటీ, ఫార్మా, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాలకు చెందిన కంపెనీలు జాబ్ మేళాలో పాలుపంచు కున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు

# తెలంగాణ అభివృద్ధికి కేరాఫ్ గా కాంగ్రెస్ పాలన

**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేరాఫ్ గా కాంగ్రెస్ ప్రభుత్వం గెలుస్తోందని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని జిఎస్ గార్డెన్ లో మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,12వేలకు మించి జాబ్ లు ఇవ్వలేరని హారీష్ రావు అనటం హ్యాస్యస్పదంగా ఉందని, గడిచిన 18 నెలల్లో 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. నిరుద్యోగులు, జాబ్ ల గూర్చి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడైనా మాట్లాడారని, 2014 నుండి 2023 బీఆర్ఎస్ రాజ్యం ఏలినప్పుడు ఎన్నీ జాబులు ఇచ్చారో,ఏ పనులు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని, వాటిని దాటుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలను ఆదుకుంటుందన్నారు. తాను సామాన్య కార్యకర్తగా పనిచేసే మంత్రి స్థాయి వరకు ఎదిగానన్నారు. తాను మంత్రిగా మొదటిసారి కోరుట్ల నియోజకవర్గ కేంద్రానికి రావడంతో స్థానిక ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు.కష్టకాలంలో పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు, నాయకునికి తాను అండగా నిలుస్తానన్నారు. మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు అండతోనే తాను రాజకీయంలో ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని సూచించారు. ఈ మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ మంత్రిగా లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కోరుట్ల నియోజకవర్గం లో వేల సంఖ్యలో నూతన రేషన్ కార్డు రావడంతో నిరుపేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, బస్సు ప్రయాణం, రూ.500 కే సిలిండర్ వంటి పథకాల అమలుతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ అభ్యర్థులు భారీ విజయం సాధించాలన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులతో పాటు పలు సంక్షేమ, మైనార్టీ స్కూల్స్ ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. కాగా కోరుట్ల నియోజకవర్గం లోని పలు కుల సంఘాలు ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంత్రి లక్ష్మణ్ కుమార్, జువ్వాడి నర్సింగారావు, కృష్ణారావు లను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురెడ్డి విజయ ఆజాద్, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్పల్లి, పట్టణ, మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, సింగిల్ విండో చైర్మన్లు, పలు ఆలయాల చైర్మన్లు డైరెక్టర్లు, నాయకులు, కారకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

### -మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు దిశా నిర్దేశం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో రాష్ట్రమహిళా కాంగ్రెస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి హాజరై జగిత్యాల మహిళా కాంగ్రెస్ నివేదికను కమిటీ కీ అందించి, వివరించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టం చేసేందుకు జిల్లా మహిళా కాంగ్రెస్ బాధ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి నెల విధిగా మహిళా కాంగ్రెస్ సమావేశాలు నిర్వహించాలని, జిల్లా మండలం, బ్లాక్, బూత్ కమిటీ లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చెయ్యాలన్నారు. కమిటీ ల బాధ్యులు సైతం విధిగా జిల్లా కమిటీ ఇచ్చే సూచనలకు పాటిస్తూ ముందుకు సాగలాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం, మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు



సాగుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందన్నారు. ప్రతిపక్షాల విమర్శలు ఎప్పటికప్పుడు తిప్పి కొడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకోని వెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగె రాష్ట్ర శాఖ ఇచ్చే సూచనలు, ఆదేశాలకు అనుగుణంగా మహిళా కాంగ్రెస్ కమిటీ లు పనిచెయ్యాలని సూచించారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు.

# జగిత్యాల వార్త

## మంత్రి వివేక్ వెంకట స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్ , మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ని వారి నివా సంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో పరస్పర సౌహార్దపూరిత చర్చలు జరగగా, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు రాష్ట్ర అభివృద్ధి పరమైన అంశాలపై కూడా వారు ఆలోచనలు పంచుకున్నారు. శ్రీవివేక్ వెంకటస్వామి గారు మాజీ మంత్రి రాజేశం గౌడ్‌కి ఈ మర్యాద కలయికపై కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పలువురు నాయకులు, పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులతో సామూహిక భోజనం చేసిన ఎంపీడీవో

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పిఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాలో శనివారం రోజున ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహి స్తున్న జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్లో నుండి సేంద్రియ ఎరువులతో పండించిన తాజా తాజా వంకాయలను మధ్యాహ్న భోజనమునకు అందజేయగా ఎంపీడీవో లచ్చాలు మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో బియ్యం,వంట సామాగ్రి, వంటగది పరిశుభ్రత ను పరిశీలించారు,మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా వడ్డిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో సామూహిక భోజనం చేశారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు.కిచెన్ గార్డెన్లో ఉన్న తాజా కూరగాయలను మధ్యాహ్న భోజనమునకు ఇవ్వడం ద్వారా విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వము అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు కల్పిస్తుంది కాబట్టి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను చేర్పించండి అని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ ను అభినందించారు. ఇ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, బోగ నాగరాణి, బి. స్వరూప,బి.లలిత, బి.మోనిక మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ గతిని మార్చిన మహా నేత పీవి నర్సింహారావు

### -రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



దేశ గతిని మార్చిన మహా నేత పీవీ నర్సింహారావు అని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు అన్నారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో నిర్వహించిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవి నర్సింహారావు జయంతి కార్యక్రమం కు హాజరయ్యారు. పీవీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం క్లిష్ట పరిస్థితిలో ఉండగా ఆయన దేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు. తనకున్న ప్రతిభ చతురతతో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ గతినె మార్చిన తెలుగు తేజం పీవి నర్సింహా రావు అని కొనియాడారు. తొలి తెలుగు ప్రధానిగా, ఆర్థిక సంస్కరణలకు రూపకర్తగా ఆయన ఖ్యాతిని గడించారన్నారు. బహుముఖ బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలుగు రాష్ట్రానికి, ఈ దేశానికి ఆయన చేసిన సేవలు చిర స్మరణీయం అన్నారు. ఇలాంటి నేతను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఉన్నారు.

## చలో నిజామాబాద్ కిసాన్ సమ్మేళనం

### -అమిత్ షా పర్యటనను విజయవంతం చేద్దాం
### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో బిజెపి మండల అధ్యక్షులు ఆదేపు నర్సయ్య ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో జరగబోయే అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాలని తుంగూరు గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి 29 తేదీ ఆదివారం రోజున కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా వస్తున్నారని ప్రారంభం అనంతరం పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్లో రైతు సమ్మేళనం బహిరంగ సభల్లో పాల్గొంటారని, మండలంలోని రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షని నెరవేర్చిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఇందూరు పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డి, కి బీర్పూర్ మండల ప్రజలు రైతులు కార్యకర్తల పక్షాన ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇన్చార్జి పాత రమేష్, ఘర్షకుర్తి రమేష్, మామిడిపెల్లి లింగన్న, బండారి రవి, శీలం భూమేష్, బద్దెల గంగారాజం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జవ్వాజి శంకర్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250 గజాల స్థలం, గుర్తింపు కార్డులు, 25,000, పెన్షన్ సౌకర్యం వెంటనే అమలు చేయాలనీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శాంతి యూత దీక్ష, తేది సోమవారం రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు తహసీల్ చౌరస్తా ఆర్ డి ఓ ఆఫీస్ ముందు ఒక రోజు శాంతి యూత దీక్ష కార్యక్రమం జరుగుతుంది, కావున జిల్లాలో ఉన్నటువంటి ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరుచున్నాము అలాగే కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వనున్నారు తెలిపారు, దీక్షకు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు ఇట్టి దీక్షకు సంఘీ బావం తెలుప గలరని ఉద్యమ కారులం కోరుకుంటున్నాము, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ రాగుల రాజు ఉపాధ్యక్షులు తన్వీర్ సత్యం రావు, ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్ సంయుక్త కార్యదర్శి పరకాల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశువైద్యాధికారికి పుట్టినరోజు అభినందనలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పశు వైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ కే వేణుగోపాలరావు పుట్టినరోజు సందర్భంగా శనివారం జిల్లా కార్యాలయంలో పుట్టినరోజు అభినందనలు తెలుపుతూ బొకేతో శాలువాతో పశు వైద్య శాఖ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిగేటి రవీందర్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ పర్యవేక్షకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## కల్లెడ గ్రామపంచాయతీ కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటిన డిఆర్డిఏ పిడి రఘువరన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున గ్రామపంచాయతీ కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో డిఆర్డిఏ పిడి రఘువరన్ మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ ప్రోగ్రాం అధికారి గంగా లక్ష్మణ్ పంచాయతీ కార్యదర్శి రాజు ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య కూలీలు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త:



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి తెలంగాణ జన సమితి పార్టీ సత్తా చాటుతామని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల అధ్యక్షులు అన్నారు. రాష్ట్ర పరిశీలకుల పర్యవేక్షణలో శనివారం మెట్ పల్లి లో వివిధ జిల్లా అధ్యక్షుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా టిజెయాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగోని శంకర్ రావు మాట్లాడుతూ, పార్టీ వ్యక్షాన ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తో అలయన్స్‌లో గానీ, ఒంటరిగా గానీ పోటీ చేయడానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు గత పదేండ్ల నిరంకుశ పాలనలో కూడా ఉద్యమ కారులుగా తెలంగాణ జన సమితి పార్టీ నేతలు, కార్యకర్తలు చేసిన కృషిని వారు గుర్తు చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేసిన తీరును వివరించారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పోటీ చేసి తప్పకుండా గెలవబోయే స్థానాల వివరాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులకు ఆయా జిల్లాల అధ్యక్షులు వివరించారు. ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయడమేనని నిర్ణయించారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమయస్ఫూర్తితో పోరాటం చేస్తున్న పార్టీ నేతలను, కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ ఎన్నికల సన్నాహక సబ్ కమిటీ నాయకులు కుంట్ల ధర్మార్జున్, కంతి మోహన్ రెడ్డి, నిజ్జన రమేష్, రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, సర్దార్ వినోద్ కుమార్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, బొజ్జ కనకయ్య, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆరేపల్లి విజయ్ కుమార్, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు అరికెళ్ల స్రవంతి, కరీంనగర్ జిల్లా కన్వీనర్ మోర గణేష్, కరీంనగర్ జిల్లా యువజన సమితి అధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, కోరుట్ల నియోజకవర్గం నాయకులు కాట దశరథ రెడ్డి, ఏశాల గంగారెడ్డి, కంతి రమేష్, శనిగరపు అశోక్, వన్నెల శశి కుమార్, మ్యాన సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఇంద్రసేన యూత్ సభ్యుడు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రయివేటు హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న లక్ష్మీ ్మ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఒ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అను సంధాన కర్తఉదయ్ కుమార్, ఇంద్రసేన యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు సంప్రదించగా ఇంద్రసేన యూత్ సభ్యుడు, సామాజిక సేవకుడు అరిసే రాజ మురళి సమాచారం తెలుపగా మురళి వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అరిసే రాజ మురళి తను ఇంతవరకు రక్తం ఇవ్వలేదని, ఎవరికైనా అవసరం అయితే చెప్పమని 2 రోజుల క్రితం ఫోన్ చేసి చెప్పాగా శనివారం ఫోన్ చేసిన వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన అరిసే రాజ మురళి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, ఇంద్రసేన యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## అందరికీ ఆత్మరక్షణ హక్కు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ప్రతి పౌరుడు మాన, ప్రాణ, ఆస్తి, కుటుంబంపై దాడి జరిగినప్పుడు చట్టం నుంచి రక్షి ంచుకునే హక్కు ఉందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది హరి అశోక్ కుమార్ ప్రజల సమాచారం కోసం తెలిపారు. దీనినే ఆత్మరక్షణ హక్కు అంటారని, తమను తాము రక్షి ంచుకునే సమయంలో ఎదుటి వ్యక్తికి హాని కలిగినా అది నేరం కిందకు రాదు. ప్రమాదం జరిగినప్పుడు పోలీసు స్టేషన్ కు ,కోర్టుకు వెళ్లే సమయం లేనప్పుడు అప్రమాదం నుంచి తనను తాను లేదా ఆస్తిని రక్షి ంచుకునే తక్షణ చర్య. ఎవరైనా కత్తితో దాడి చేయబోయినా ,ఇంట్లో దొంగలు పడినా ,మహిళలపై అత్యాచార దాడి జరిగిన సమయాల్లో ఈ హక్కును ఉపయోగించే బలాన్ని, సందర్భంను బట్టి పరిమితంగా వాడాలి. ఎలాంటి ముప్పు, హాని లేనప్పుడు ,అధికారులు చట్టపరముగా చేసే పనులను అడ్డగించినప్పుడు, నిబంధనలను అతిక్రమించినా అది వర్తించదు. అక్రమ దాడి జరిగినప్పుడు అన్ని సందర్భాల్లో పోలీసులు వచ్చి రక్షి ంచలేరు. దీనిని దృష్టిలో ఉంచుకొని భారత న్యాయ సంహిత 2023 చట్టం లోని సెక్షన్ 34 నుంచి 44 ప్రకారం తనను తాను రక్షి ంచుకునే హక్కు పౌరులకు కల్పించింది. చట్టాన్ని అర్థం చేసుకొని సరైన సందర్భాల్లో ఉపయోగిం చుకోవాలి. కానీ అది ఇతరుల ప్రాణాలకు నష్టం వాటిల్లేలా కాదని హరి అశోక్ కుమార్ వివరించారు.

## స్వర్ణకార సంఘం భవనం కోసం మంత్రికి వినతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలో స్వర్ణకార సేవా భవనం నిర్మాణం కోసం నిధుల మంజూరు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ కు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు శనివారం పట్టణంలోని కొమిరెడ్డి రాములు నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నిధుల కేటాయింపు కోసం మంత్రి సుముఖత వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సి ంగరావు, టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లేందుల కృష్ణమాచారి, నాయకులు తోగిటి విద్యాసాగర్, కలికోట లక్ష ్మణ్, శేఖర్, బిజ్జరపు మురళి, వంగల మహేందర్, దొనోజు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి తప్పిన ప్రమాదం

మెట్ పల్లి, ప్రభాతవార్త:





రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ కు మెటుపల్లి మండలంలోని మారుతి నగర్ వద్ద శని వారం రాత్రి ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. మంత్రి మెటుపల్లి లో తన పర్యటన ముగిం చుకుని తిరుగు ప్రయా ణంలో ధర్మపురి వెళ్తుం డగా మెట్ పల్లి శివారు మారుతి నగర్ వద్ద మంత్రి వాహనానికి పెను ప్రమాదం తప్పింది. మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ ప్రయాణి స్తున్న కారుకు, నిజామా బాద్ వైపు తరలిస్తున్న స్క్రాప్ కారు ఏకంగా మంత్రి వాహనాన్ని తాకడంతో, మంత్రి ప్రయాణిస్తున్న కారు ముందు టైర్ ఊడిపోయిందని, వెంటనే అప్రమత్తమైన భద్రత సిబ్బంది మరో కారు లో మంత్రిని అక్కడినుండి తీసుకు వెళ్ళారు.

# మెట్‌పల్లి వార్త



## పట్టణ పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణ పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం అవసరమని మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల గురించి, తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ఆర్పి లకు, ప్రజలకు శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా జ్వరం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మీ ఇంటి లోపల కూలర్లలో పూల కుండీలలో డ్రమ్ములలో నీళ్లు నిలువ ఉండకుండా చూడాలని, ఎప్పటికప్పుడు నీరును మార్చి వేయాలని తెలిపారు. ఇంటి లోపల ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి నుండి వెలువడే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని పేర్కొన్నారు. మెట్పల్లి పట్టణాన్ని క్లీన్ సిటీగా తయారు చేద్దామని, ప్రజలు రోడ్లమీద గాని మురికి కాలువలలో గాని చెత్త వేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి ్మ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, టీఎంసీ సోమిడీ శివ, సిస్టమ్ మేనేజర్ శ్రీకాంత్, ముజీబ్, సి ఓ జ్యోతి, ఎండి నిజాం, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చలో నిజామాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

-రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ రఘు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



నేడు జరిగే చలో నిజామాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ రఘు శనివారం ప్రజలను, బిజెపి కార్యకర్తలకు కోరారు. భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ నాయకత్వంలో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి వస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయలని బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు కోరుట్ల నియోజకవర్గం నాయకులు చిట్నేని రఘు కోరుట్ల నియోజకవర్గ ప్రజలను రైతులను నాయకులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, తుకారం గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ హైవే గుర్తించిన ప్రమాద స్థలాలు

రామప్పను సందర్శించిన స్వీడన్ ప్రొఫెసర్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం స్వీడన్ దేశానికి చెందిన ప్రొఫెసర్ లూయిస్ స్టేవా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి తెలిపారు. మండల కేంద్రములో ఆయన శనివారం మాట్లాడుతూ ఇల్లు రాని నిరుపేదలు చాలామంది ఉన్నారని సూచించారు. నిరుపేదలను వదిలి ఇండ్లు,బంగ్లాలు, వ్యవసాయ స్థలాలు,ఉద్యోగాలు ఉన్న వారికి కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు.ఇందిరమ్మ కమిటీలు స్వంత లాభాల కోసం చేసిన మోసం గురించి, అవినీతి గురించి, మాట్లాడితే దానికి సమాధానం చెప్పకుండా,లబ్ధిదారులను రెచ్చగొట్టడం ఏమిటని ప్రశ్నించారు.మండలానికి కేటాయించిన ఇండ్లలో సగానికి పైగా ఉన్న వారికే కేటాయించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అసలైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్,మాజీ ఎంపీటీసీలు గొట్టిపర్తి పర్శరాములు,సావనపల్లి అనిల్,పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు,సీనియర్ నాయకులు రాగటి రమేష్, గుర్రం తిరుపతి రెడ్డి, బుర్ర దేవయ్య ,రాగటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్ షిప్ అందజేత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



పదవితరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వాసంతి దేవి చారిటబుల్ ట్రస్ట్ వారు శనివారం నగదు అందించారు.ట్రస్ట్ భాద్యులు వెంకట రామారావు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ కింద మండలములోని దాచారం ప్రభుత్వ పాఠశాలలో 202425 సంవత్సరానికి చెందిన పదవతరగతిలో ప్రథమ స్థానములో నిలిచిన భావనకు 50 వేలు,ద్వితీయ స్థానం శరణ్యకు 30 వేలు, తృతీయ స్థానం వర్షితకు 20 వేలు నగదు అందించారు.వాసంతి దేవి జయంతిని పురస్కరించుకొని తన కుమారులు భరత్ రావు, శరత్ రావు లు నగదు అందించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధరణి పేరుతో భూములను కొల్లగొట్టిన కేసీఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ధరణి పేరుతో భూములను కొల్లగొట్టిన కేసీఆర్ కుటుంబమని పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం అన్నారు . శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని బివి నరసింహారావు జయంతి సందర్భంగా చిత్రపటానికి గజ్జల కాంతం పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేటీఆర్ టూర్ పేర్లతో విదేశాలకు వెళ్లి సొంత వ్యాపారాలకు పెట్టుబడులు పెట్టి రావడం జరిగిందని అన్నారు . గతంలో ప్రభుత్వ భూములు దళితులకు పంపిణీ చేస్తే వాటిని కూడా కేసీఆర్ కుటుంబం స్వాహా చేసిందన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ కుటుంబం నుంచి ప్రాణ త్యాగం చేసిన వారు ఎవరైనా ఉన్నారని అన్నారు. బి ఆర్ ఎస్ నేతల అవినీతి అక్రమాలపై విచారణ జరుగుతుందని కేసీఆర్ కుటుంబం బీహార్ జైలుకు వెళ్తారని అన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ మంత్రిగా ఉండి మాకు అను తయారు చేసుకొని వేల ఎకరాల భూములను కబ్జా చేశాడని అన్నారు . తెలంగాణ ఉద్యమం కేసీఆర్ మొదలు పెట్టలేదని, టీడీపీ పార్టీలో భూస్వామిలతో కలిసి టీఆర్ఎస్ పార్టీ పెట్టారని విమర్శించారు. అధికారం కోసమే పార్టీ పెట్టుకొని రాజకీయాలు చేసి, తెలంగాణ సెంటిమెంట్ తో ముఖ్యమంత్రి అయ్యాడని మండిపడ్డారు. ఉద్యమాలు చేసిన చరిత్ర తమదని, కెసిఆర్, కేటీఆర్ ఏ ఉద్యమాలు చేశారో సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పదవులకు రాజీనామా చేసి పోరాటం చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ లు తెలంగాణ జాతిపితలవుతారని అన్నారు . తెలంగాణ రాష్ట్రం కోసం ఒక్క దొర ప్రాణ త్యాగం చేయలేదని, అనగారిన వర్గాల వేలాది బిడ్డలు ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పులు చేసి, కల్వకుంట్ల కుటుంబం 3 లక్షల కోట్లు దోచుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడీ చేసి విదేశాల్లో కంపెనీలు పెట్టి వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు . . ప్రభుత్వంపై పెరుగుతున్న ఆదరణను చూడలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఆడెపు ప్రభాకర్, ఆకునూరి బాలరాజు, అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్ మహానాడు జాతీయ అధ్యక్షుడు రాగుల రాములు, గడ్డం కిరణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గం

వీర్నపల్లి ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి ఆదేశానుసారం మండల కార్యవర్గన్ని శనివారం రోజు నియమించడం జరిగిందిఉపాధ్యక్షులుగా మడుగుల లింబద్రి, పిట్టల లక్మన్,లకావత్ రాజు, గంగాధరి కుమార్,ప్రధాన కార్యదర్శిగా పిట్ల నాగరాజు, భట్టు పిర్యా కార్యదర్శులుగా బాజిరెడ్డి రాజు, మాలోత్ మాలోత్ పుష్పలత,మాలోత్ మమత, జినుక ప్రతాప్,కోశాధికారిగా బానోత్ పెద్ద రాజు లను నియమిస్తూ 33 మంది కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగిందాని ఈ నియామకం తక్షణం అమల్లోకి వస్తుందని అన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ బలోపేతానికి గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారు స్థానిక ఎన్నికల లో గెలిపే లక్ష ్యంగా బిజెపిని ముందుకు తీసుకెళ్తామని తెలుపుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులయే విడుదల చేయాలి,

,వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని సి ఐ టి యు అనుబంధం సంఘం నాయకులు మధ్యాహ్న భోజన కార్మికులు ఎం ఇ ఓ ఆఫీస్ ముందు శనివారం రోజు ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు,మెస్ చార్జీలు,ఎగ్స్ బిల్లులు,గౌరవ వేతనం రాకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మధ్యాహ్న భోజన కార్మికులు కిరాణ షాప్ లల్లో అప్పులు చేసి పాఠశాలకి కావలసిన సరుకులు తెచ్చి విద్యార్థులకు వండుతున్నారని తెచ్చిన అప్పులకు మిత్తులు పెరుగుతున్నాయి తప్ప కార్మికులకు బిల్లులు రాలేనటువంటి పరిస్థితి ఉందన్నారు ఇప్పటికైనా మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేసి కనీస వేతనం 10,000 వేల రూపాయలు అమలు చేసి వారి సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు లేని యేడల మధ్యాహ్న భోజన కార్మికులు అందరితో కలసి కలెక్టరేట్ ముట్టడించి ఉద్యమం ఉద్రిక్తం చేస్తామన్నారుఅనంతరం సి ఐ టి యు అనుబంధం సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ వేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్,మధ్యాహ్న భోజన కార్మికులు శ్యామల,లక్షి ్మ రాజవ్వ,ఎరవేణి భూదవ్వ, భాగ్యవ్వ,లింబావ్వ భారతి,దేవవ్వ, లక్షి ్మ,గంగవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## ఎస్సై ఎల్లగౌడ్ కు సన్మానం



ప్రభాత వార్త: రాజన్న సిరిసిల్ల

వీర్నపల్లి మండలనికి సుమారు పదకొండు నెలల పాటు ఎస్సైగా మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటు తన సేవలు అందించి బదిలీపై వెళుతున్న ఎస్సై ఎల్లగౌడ్ ను సన్మానం చేసిన రంగంపేట గ్రామ మాజీ సర్పంచ్ సుతరి మల్లయ్య, మాజీ సర్పంచ్ పంబాల చిన్న కాశీరం,లకావత్ రాజేందర్, లకావత్ తిరుపతి, నందగిరి అంబదాస్,పొన్నం శంకరయ్య, మాలోత్ జవార్లల్,రాజన్న సిరిసిల్ల బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోతు సురేష్ నాయక్, మాజీ జిల్లా కో అప్సన్ సభ్యులు చాంద్ పాషా తదితరులు ఉన్నారు

## మంత్రిని కలిసిన సీనియర్ నాయకులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ పార్లమెంట్ కో ఇన్చార్జ్ కొండూరు గాంధీ శనివారము తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో కలిసి మంత్రిని సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాను, మైనింగ్ మాఫియాను అరికట్టాలని మంత్రిని కోరారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక లేని లోటు తీర్చారని, బేస్మెంట్ వరకు నిర్మించుకున్న నిరుపేద కార్మికులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాధికారి

గంభీరావుపేట,ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను జిల్లా విద్యాధికారి ఎస్. వినోద్ కుమార్ శనివారము అభినందించారు. పదవ తరగతి విద్యార్థులతో నేరుగా కలిసి వారితో మాట్లాడారు. వచ్చే నెలలో ఢిల్లీకి వెళ్తున్న ప్రాజెక్టు విద్యార్థులను మరియు సైన్సు ఉపాధ్యాయులు సంపత్ కుమార్ ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సంటి గంగారం, ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు లతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# 24 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**-పది ఏండ్లు నిర్వీర్యం అయిన రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరుచేశాం.**

**-ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం కేంద్రంలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేసుకొని స్థానిక గోల్డెన్ ఫంక్షన్ హాల్లో జూలపల్లి మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన 227 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 11 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రూ 11,01,276 విలువ గల చెక్కులను, 43 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ 17,16,600 విలువ గల చెక్కులను పంపిణీ చేసి,అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు స్థానిక తహసీల్దార్, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ జూలపల్లి మండలంలో 1.24 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల కంపౌండ్ వాల్, కుల సంఘాల భవనాలు, అంతర్గత రోడ్లు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేసుకోవడం చాలా సంతోషం గా ఉంది మండలం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల నిధులతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు



చేసిందన్నారు.పది సంవత్స రాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమం తో పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత బి.ఆర్.ఎస్ పార్టీ పేద ప్రజలను మోసం చేస్తూ సంక్షేమం విషయంలో ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు.అలాగే పది ఏండ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తోందని అన్నారు.రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వారికి తీవ్ర అన్యాయం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు.అలాగే మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ విద్యా, వైద్యంపై చిత్తశుద్ధితో పని చేస్తుందని అలాగే 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి మహిళామణు లకు మేలు చేస్తున్నామని పెద్దపల్లి చిరకాల స్వప్నం అయిన బస్సు డిపోను కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరు చేయించుకోవడం జరిగిందని త్వరలో



బస్సు డిపో పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందని రైతు మొహంలో చిరునవ్వు చూడటమే మా ధ్యేయం అని అన్నారు.గత ప్రభుత్వంలో జూలపల్లి మండలంలోని రైతులు పండించిన పంటలో కూడా తరుగు పెట్టి రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ ప్రభుత్వం గత నాయకులు అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు.మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ గణనీయంగా జమ చేయడం మనకు గర్వకారణం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వేళల ప్రజల మద్దతు ఉండాలని ఎమ్మెల్యే విజయరమణా రావు కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీఓ పద్మజ,ఎంపీవో అనిల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గందు సంజీవ్,దూళికట్ట సింగల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,లోక జలపతి రెడ్డి,బోద్దుల లక్ష్మణ్,దారబోయిన నర్సి ంగ్ యాదవ్,కొమ్మ పోచాలు,బొజ్జ శ్రీనివాస్,గొట్టేముక్కల రవీందర్ రెడ్డి, బండి స్వామి, తొంటి మధుకర్,ఈర్ల స్వామి,బోట్ల వెంకటేష్,పొన్నం రమేష్,డైరెక్టర్లు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సిబ్బందికి ఘనంగా సత్కారం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**




కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న పోలీసు అధికారులు సిబ్బందికి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కరీంనగర్ లో సాయుధ దళ విభాగం లో ఆర్ ఎస్సై గా పనిచేసిన డి స్వామి (41), ఉమెన్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై గా పనిచేస్తున్న సిహెచ్ శ్రీనివాస్ (41), గన్నేరువరంలో ఏ ఎస్సై గా పనిచేస్తున్న పి లక్ష్మీనారాయణ (35 ), వీణవంక పి ఎస్ లో ఏ ఎస్సై పి . రవి (35), గంగాధరలో ఏఎస్సై పి.కిష్టయ్య (35 ), కరీంనగర్ టూ టౌన్ లో పనిచేస్తున్న ఏఎస్సై జి అనంత రెడ్డి (35 ) సాయుధ దళ విభాగం లో ఏ ఎస్సై గా పనిచేస్తున్న ఏ శంకరయ్య ( 40 ) , సాయుధ దళ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కె . సారంగపాణి( 34) , మానకొండూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎం డి బాగ్దాద్ ( 34 ) , వీణవంక పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ పి శ్రీనివాస్( 34) లు పోలీసు శాఖకు సుదీర్ఘకాలం పాటు విశేషమైన సేవలు అందించారు. పదవి విరమణ సందర్భంగా జరిగిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని అన్నారు. అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని ఆయన కొనియాడారు. ఇంతకాలం వారు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుటిల రాజకీయాలకు తెరలేపిన బిజెపి

**మతం బూచి చూపి లబ్ధి పొందాలని బిజెపి కుట్ర**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



మతం,కులం పేరుతో లబ్ది పొందాలని కుటిల రాజకీయాలు చేయడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని,ఇప్పటివరకు కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒక్క రూపాయి తేలేదని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్డుల పునర్విభజన ప్రక్రియలో ఎక్కడా కూడా కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోలేదన్నారు. పచ్చ కామెర్ల వ్యాధి ఉన్నోళ్లకు లోకమంతా పచ్చగ కనిపించినట్టు గతంలో వారి హాయంలో జరిగినట్టే ఇప్పుడు జరిగినట్టు భ్రమ పడుతున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు.అధికారులు అందరి వినతులను పరిగణనలోకి తీసుకుని ప్రక్రియ పారదర్శకంగా చేసింద్రు అని అన్నారు.అనవసర ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని మండిపడ్డారు.ఊసరవెల్లుల మాటలు ప్రజలు నమ్ముతారనుకుంటే అది పొరపాటని ఎన్నికలొస్తున్నాయంటే చాలు బిజెపి కుటిల రాజకీయాలకు తెర లేపుతుందని విమర్శించారు. విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,జిడి రమేష్,దన్నా సింగ్,దండి రవీందర్, ఆస్థాపురం రమేష్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,బషీర్,భారీ,సాయిరాం,రాజ్ కుమార్,షభాన,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సోమాజిగూడలోని నివాసంలో రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెండు వినతులను అందజేశారు. సింగరేణి రిటైర్డు ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, అదేవిధంగా రేషన్ కార్డులను జారీ చేయాలని ఈ వినతుల ద్వారా కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారని దండంరాజు రాంచందర్ రావు తెలిపారు.

# దాడి హేయమైన చర్య

**కాంగ్రెస్ నాయకుడు పీక అరుణ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పీక అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దాడులను ఆయన తీవ్రంగా ఖండిరచారు. మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలుంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని అన్నారు. మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించదగిన పరిణామం కాదని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అల్ఫోర్స్ లో గోరింటాకు సంబురాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ బాలికల ఇటెక్నో పాఠశాలలో ఆషాడమాస గోరింటాకు సంబురాలు ఘనంగా శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ అధినేత డా.వి నరేందర్ రెడ్డి పాల్గొని గోరింటాకు ప్రత్యేకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు ఒకరి చేతులకు ఒకరు గోరింటాకు పెట్టుకుంటూ వారి ఆనందోత్సా హాలు జరుపుకున్నారు. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యాక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఇటువంటి కార్యాక్రమాలు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

**చిట్ ఫండ్ మోసాలపై దృష్టి పెట్టండి**
**నేర సమీక్ష సమావేశంలో సిపి సూచన**

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:**

ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై, అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కు పాదం మోపాలని సిపిగౌస్‌ఆలం అధికారులను ఆదేశించారు. సంబంధిత చట్టాలకనుగుణంగా నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. చిట్‌ఫండ్ మోసాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నం దున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్‌ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాల న్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్య లను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్ లు, లాఠీలు, హెల్మెట్లు వంటివి సిద్ధంగా ఉంచుకోవా లని చెప్పారు. ఎస్‌హెచ్‌ఓ లుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్‌స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా



నిర్వహించాలని, పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్‌బుక్‌ల ఏర్పా టు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, తిరిగి సెక్టార్‌లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్‌సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నం దున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్‌గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకట స్వామి(టౌన్), హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి(ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), వేణుగోపాల్ (సీటీసీ) లతో పాటు కమిషనరేట్ లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎజిఎంకు సన్మానం

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 ఎజిఎంగా విధులు నిర్వహిస్తు ఈ నెల 30న పదవీ విరమణ పొందనున్న దాసరి వెంకటేశ్వర రావును జిడికె 1 సిఎస్‌పిలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎజిఎం దాసరి వెంకటేశ్వర రావుకు హెచ్ఓడి సైదీశ్వర్ శాలువా కప్పి, పూలబొకే, జ్ఞాపిక అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణిలో ఎజిఎంగా దాసరి వెంకటేశ్వర రావు అందించిన సేవలను కొనియాడారు. శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నరసింహా రావు, సిబ్బంది వేణు, పోషం, నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఫోర్ మెన్లు రాజేందర్, రాజేశ్వర్ రావు, తిరుపతి తదితరులున్నారు.

## ఎస్‌హెచ్‌జి మహిళలకు ప్రమాద బీమా చెక్కు అందజేత

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఎస్‌హెచ్‌జి మహిళలకు మంజూరైన ప్రమాద బీమా చెక్కును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు శనివారం అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ అధ్యక్షతన మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరయ్యారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని మహిళ సంఘ సభ్యులు 9 మంది వివిధ కారణాలతో చనిపోగా వారి కుటుంబ సభ్యులకు రూ.34,65,950 చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో మెప్మా మహిళా సంఘ సభ్యులకు ప్రతి సంఘానికి 20 లక్షల రూపాయలు బ్యాంకు లింకేజీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి పట్టణంలోని మెప్మా మహిళా సంఘాలకు 100 కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మనోహర్, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, తహశీల్దార్ రాజయ్య తదితరులున్నారు.

## సర్టిఫికేట్ల పరిశీలన

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో పాలిసెట్ 2025 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ తెలిపారు. పాలిసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులు పాలిసెట్ ర్యాంక్ కార్డ్ టికెట్, 10వ తరగతి మెమో, స్టడీ సర్టిఫికేట్ (4 నుంచి 10వ తరగతి వరకు), కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయం సర్టిఫికెట్, 10వ తరగతి టిసి ఆధార్ కార్డ్, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్‌ల యొక్క జిరాక్స్ కాపీని, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని పాలిసెట్ హెల్ప్ లైన్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.సురేష్ కుమార్ తెలిపారు.

## శ్రీ రాజగోపాల స్వామి భూమి కవులుకు వేలం

**ఓదెల ప్రభాతవార్త.**

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలోని శ్రీ రాజగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూముల సర్వే నెంబర్లు 1079,1080,1092 రగ్బా మొత్తం.ఎ 3.26. గుంటల భూమిని172025 నుండి 152026 వరకు భూమిని కవులు చేసుకొనుటకు గాను 30 6 2025 ఆదివారం రోజున శ్రీ రాజగోపాల స్వామి ఆలయంలో భూమి కౌలుకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు ఇందులో పాల్గొనే వారు ముందుగా ధరవస్తు సొమ్ము 10వేల రూపాయలు ముందుగా కట్టి ఇందులో పాల్గొనాలని అదే విధంగా గ్రామ ప్రజలు పాల్గొనాలని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో బి సద య్యతెలిపారు.

# కరీంనగర్ వార్త



## కరీంనగర్ రూరల్ ఏసిపి బదిలీ

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:**

కరీంనగర్ రూరల్ ఏసిపి శుభంప్రకాష్ బదిలీ అయ్యారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా రూరల్ ఏసిపి బదిలీ చేసినట్లు తెలుస్తుంది. ఐపిఎస్ అధికారి అయిన శుభంప్రకాష్ శిక్షణలో భాగంగా ఏసిపి గా అతిపెద్ద డివిజన్ అయిన కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ ఏసిపి గా పనిచేశారు. బదిలీల్లో భాగంగా ఆయనకు వరంగల్ ఏఎస్పీ గా పోస్టింగ్ ఇచ్చారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో తిరిగి రూరల్ ఏసిపి గా ఎవరికి చోటు కల్పించలేదు. ప్రస్తుతం కమిషనరేట్ లో వెయిటింగ్ లో ఉన్న వారికి అవకాశం కల్పిస్తారా లేక మరిన్ని బదిలీలు జరిగే అవకాశం ఉందని అధికారులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు సిసిఆర్బి ఏసిపి విజయ్ కుమార్ కు కూడా స్థాన చలనం కలిగింది. విజయ్‌కుమార్ ను యాదగిరిగుట్ట డిఎస్పీగా అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సిసిఆర్బి ఏసిపి గా హుజురాబాద్ లో పనిచేసే బదిలీ అయిన శ్రీనివాస్ జి కి స్థానం కల్పించగా, టాస్కోర్స్ ఏసిపిగా సతీష్ కు, సిసిఎస్ ఏసీపీగా నరసింహులు బదిలీలో భాగంగా రానున్నారు.

## బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన రెండు కుటుంబాల్లోని పిల్లలు లేని వారు వారి బంధువులు, రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. బంధువులు రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయం లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, ఎల్.సి.పి.ఓ రాజు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి రూ.40 లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి

**పిఎస్‌సిడబ్ల్యూయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



పెద్దపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని గోదావరి గెస్ట్ హౌస్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్న చక్రి అనే కుటుంబానికి రూ. 40లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని టియుసిఐ అనుబంధ ప్రగతి శీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ కోరారు. గెస్ట్ హౌస్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ సింగరేణి యాజమాన్యం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ఖాతాలు ఓపెన్ చేయించి ప్రతి నెల వేతనాలు ఇదే బ్యాంకు ద్వారా అమలు అయ్యేటట్టు చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ బ్యాంకుతో ఫినివేని యాజమాన్యం ఒప్పందం కూడా చేసుకుందని తెలిపారు. ఈ బ్యాంకులో ఖాతా ఉండి వేతనం తీసుకున్నట్లయితే కాంట్రాక్ట్ కార్మికుడు ప్రమాదంలో మరణించినట్లయితే రూ. 40 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింప చేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సిఅండ్ఎండి బలరాం ప్రకటించారని తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారంగా గెస్ట్ హౌస్ కార్మికుడు ప్రమాదంలో మరణించినందున రూ. 40 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ఇలాంటి షరతులు లేకుండా వర్తింపజేయాలని బ్యాంకు యాజమాన్యాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

# దివంగత మాజీ ప్రధాని పివి నర్సింహరావు మన దేశానికి.. ఇంటింటా టీవి..

## ఆయన ఆశయాలు కొనసాగిద్దాం.. జయంతి వేడుకల్లో వక్తల సందేశం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** బహుబాష కోవిధుడు, భారత రత్న, ప్రపంచ దేశాలకు దిక్సూచి అయిన హుజురాబాద్ గడ్డమీద పుట్టిన తెలుగు బిడ్డ స్వర్గీయ పాములపర్తి వెంకట నర్సింహరావు 104వ జయంతి సందర్భంగా శనివారం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో పివి జయంతి వేడుకలను అనేక రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల అధినేతలు, దళితసంఘాలు ఘనంగా నిర్వహించారు. ఎక్కడ చూసిన పివి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హుజురాబాద్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పివి సేవా సమితి అధ్యక్షులు తూము వెంకట్‌రెడ్డి, మాజీ రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు, సీనియర్ డాక్టర్ ఐఎంఎ నాయకులు డాక్టర్ బి రామలింగరెడ్డి, మాజీ జెడ్పిటిసి తోట రాజేంద్ర ప్రసాద్‌లు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లి ప్రపంచ దేశాల సరసన చేర్చిన ఘనత దివంగత ప్రధాని పివి నర్సింహరావుకే దక్కుతుందని, భారతదేశం గర్వించదగ్గ నాయకుడని, పివి అంటేనే.. భారతదేశంలో ఇంటింటా టీవి అని, అన్ని వర్గాల ప్రజలు నిత్యం స్మరించుకుంటారన్నారు. హుజురాబాద్ ప్రధాన కూడలిలో పివి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయవల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.

**జమ్మికుంట గాంధీచౌరస్తాలో** మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, బొంగోని వీరన్నల ఆధ్వర్యంలో పివిచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి, కోటిలు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని పివి నర్సింహరావు తన పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను చక్కపెట్టి, ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టిన మహానీయుడని, ఆయన ఆశయాలను కడదాక తీసుకెళ్లాలని దేశిని కోటి పిలుపునిచ్చారు. పివి నర్సింహారావు 13భాషలు స్పష్టంగా మాట్లాడే బహుభాష కొవిధుడని, ఆయన నేటితరం రాజకీయ నేతలకు ఆదర్శ ప్రాయుడని కోటి కొనియాడారు.







**ఇల్లందకుంట మండల కేంద్రంలో** శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పివి నర్సింహరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దివంగత నేత పివి నర్సింహరావు, ఆనాడు రాష్ట్ర ముఖ్య మంత్రిగా, ఆ తదుపరి దేశ ప్రదానిగా ఆయన చేసిన సేవలు భారతజాతికి నేడు తలమానికంగా నిలిచాయని, రాజకీయాలలో ఆయన నిజాయితీ, నిబద్ధదత, ఆయన క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ పటిమతో అనేక విజయాలు సాదించారని పెద్ది కుమార్ కొనియాడారు. పివి నర్సింహరావు చేసిన అతి గొప్ప పనులలో భూ సంస్కరణలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. భారతదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థలను బలోపేతం చేసిన ఆర్థిక సంస్కర్త అని ఆయన అన్నారు.

వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పివి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నేతలు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బి మనోజ్, విద్యాసాగర్, ప్రదీప్‌రావు, సంపత్‌రెడ్డి, వేల్పుల రత్నం, పల్కాల ఈశ్వర్‌రెడ్డి, వేల్పుల ప్రభాకర్‌లతో పాటు పలువురు పాల్గొనగా, జమ్మికుంటలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వాప్న, కాంగ్రెస్ పార్టీ నేతలు మారపెల్లి భిక్షపతి, శ్వేత, రమేష్, దీక్షిత్, రాంరెడ్డి, సలీం పాషా, పిడుగు భాగ్య, పూదరి శివ, రవి, అజయ్, శ్రీపాల్‌లతో పలువురు పాల్గొనగా, ఇల్లందకుంట మండలంలో ఇంగిలే రామరావు, కనుమల్ల సంపత్, ఎక్కటి సంజీవరెడ్డి, ప్రవీణ్, ఓదెలు, మహేష్‌లతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నేతలు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర్వస్వామి ఆలయంలో.. ద్విగజయంగా స్వర్ణామృత ప్రాసన పంపిణీ..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వికాస తరంగిణీ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా ఆరు నెలల చిన్నారులు మొదలుకుని, 16 సంవత్సరాల బాల, బాలికలకు స్వర్ణామృత ప్రాసనం అందించడం జరుగుతుంది. అందులో భాగంగానే శనివారం శ్రీ త్రిదండి శ్రీమన్నారయణ రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళశాసనంలతో వ్యయ ప్రయాసాలకు ఓర్చి అన్ని వర్గాల పిల్లలకు ఈ స్వర్ణామృత కార్యక్రమం అందించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి శనివారం వివిధ ప్రాంతాల నుండి 210మంది చిన్నారులు రావడం జరిగిందని, వారందరికి ఉదయం సకాలంలో స్వర్ణామృతం అందించడం జరిగిందన్నారు. ఆర్థికపరమైన ఖర్చుతో కూడుకున్న ఈ కార్యక్రమాన్ని జమ్మికుంట పట్టణంలోని పలువురు వ్యాపార వర్గాలు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు



వచ్చి ఈ సామాజిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ఎంత ఆర్థికభారం అయినప్పటికి పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొనసాగించడానికి దాతలు పెద్ద ఎతున ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణీ చీఫ్ కో ఆర్డినేటర్ బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, అంతం రాజిరెడ్డి, పుల్లూరి ప్రబాకర్‌రావులతో పాటు మహిళ వికాస తరంగిణీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల కేంద్రంలోని పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంఈఓ శ్రీధర్, కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడివో గుండె బాబు మాట్లాడుతూ.... విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని, పట్టుదల ఉంటే అన్ని సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు చదువును ఎట్టి పరిస్థితుల్లో కూడా నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. తాను చదువుకునే రోజుల్లో చాలా ఆసక్తిగా చదువుకున్నానని, అదే తనకు నేడు ఈ స్థాయికి చేర్చిందని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ డా.జి. అనిత విద్యార్థులను ఉద్దేశించి స్వాగతోపన్యాసం చేసి, వార్షిక నివేదికను చదివి వినిపించారు. డా. చెల్లోజు శ్రీనివాస్ విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ గురించి, విద్యార్థుల్లో వస్తున్న విపరీత పోకడల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఎంఎస్ కు ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులను కూడా అభినందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకుంటారని, వారికి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆలోచన తప్ప మరొక ఆలోచన ఉండదని అన్నారు. చివరగా ఎంపిడివో గుండె బాబు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## సంస్కరణల ద్వారా దేశానికి ఖ్యాతి పెంచిన పివి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*



ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా దేశం ఖ్యాతిని పెంచిన గొప్ప మహనీయుడు మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహారావు అని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహారావు 104వ జయంతి వేడుకలు సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పివి బహుభాషా కోవిదుడని, ప్రపంచం గర్వించదగిన మహనీయుడు అని, ఆయన మన తెలంగాణ బిడ్డ కావడం మనకు గర్వ కారణం అని, కేంద్రం ఆయనకు భారత రత్న ఇవ్వడం మనకు ఇచ్చినట్లేనని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, ఐవి. నరేష్, ఐవి. రమేష్, పి. శ్రీనివాస్, రమణారావు, గుప్తా, రమేష్, డాక్టర్ బి.పి రమేష్, డాక్టర్ యోగేష్ పుండలిక్, డాక్టర్ ఎన్. శశికళ, డాక్టర్ జి. మల్లయ్య పాల్గొన్నారు.

## కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కి డాక్టరేట్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*



హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న బైరి ఆరతి కి ఓయూ ఉస్మానియా యూనివర్సిటి డాక్టరేట్ ప్రధానము చేసింది. " మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి స్మార్ట్ అగ్రికల్చరల్‌లో పత్తి దిగుబడి గుర్తింపు " అనే అంశం పై ఆమె చేసిన పరిశోధనపై ఉస్మానియా యూన్నివర్సిటి ఆమెకు డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. ఆమెకు డాక్టర్ రావడం పట్ల కిట్స్ కళాశాల డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్, డాక్టర్, మేజర్ రవీంద్ర బాబు కల్లం, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య, డైరెక్టర్, డాక్టర్ కె. శంకర్ లు అభినందించారు.

## పది ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం కోర్కల్ మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన పది ట్రాక్టర్లలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా రెవెన్యూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చెక్ పోస్ట్ మొబైల్ టీం శనివారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ అప్పగించారు. దీనిపై ఎస్ఐ తోట తిరుపతి ని వివరణ కోరగా స్పందించలేదు. అదే విధంగా మైనింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ను వివరణ కోరగా నాకు తెలియదని రెవెన్యూ కే తెలుసునని తెలిపారు.

# సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కు అందజేత

♦ కార్మికుడు మృతి చెందితే కుటుంబానికి ఈ పథకంతో ఆర్థిక భరోసా

♦ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



గోదావరిఖని,ప్రభాతవార్త:

ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి సింగరేణిలో అమలవుతున్న ఉచిత ప్రమాదబీమా పథకం కింద రూ. 1.20 కోట్ల బీమాచెక్కును రాష్ట్రఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్‌ఫూలే ప్రజాభవన్ లో జరిగిన కార్యక్రమంలో ప్రమాద బీమా చెక్కును మృతి చెందిన సింగరేణి ఆర్జీ 1కు చెందిన సపోర్టు మెన్ పెంౖడి రంజిత్‌కుమార్ భార్య లతకు అందజేశారు.సింగరేణి కార్మికుడు పెంౖడు రంజిత్ కుమార్‌కు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లో శాలరీ ఖాతా ఉందని,ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని,ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ.1.2 లక్షల ప్రమాద బీమా కింద చెల్లించడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. మృతుని కుటుంబానికి త్వరలో కారుణ్య నియామక పత్రాలు అందచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరామ్, రెడ్కో వైస్ చైర్మన్ ఎండీ ఆనీలా, ఎస్‌బిఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్‌డిఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలి

■ విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

■ కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి

■ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్





పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం) ప్రభాతవార్త:

శాంతి భద్రతల నేరాల నియంత్రణలో నిరంతరం పోలీసులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ కమిషనరేట్ కార్యాలయంలో నేరసమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్,జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమ్మోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు,ఫోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి,రోడ్డుప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతోపాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొద్కలెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిధంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం తోపాటు,అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతోపాటు, శాస్త్రీయ పద్ధతిని కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అలాగే కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని,పెండిరగ్‌లో ఉన్న కేసులను త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు.ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా, అలాగే మహిళలు,బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరంచాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ,విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు.అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని కాల్టెక్స్ ఏరియాలో ఎటిఎం దొంగతనానికి యత్నం చేసిన దొంగలని చాకచక్యంగా పట్టుకొన్న నేన్నాల్ ఎస్‌ఐ ప్రసాద్,బ్లూ కోల్ట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవి,కానిస్టేబుల్ సాయి,హోంగార్డ్ సంపత్‌లకు సిపి నగదు రివార్డు అందించి, అభినందించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్,అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, కమీషనరేట్ పరిధి ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, సిఐలు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్‌ఐలు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర చీఫ్ సెక్రటరీని కలిసిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును రామగుండం ఎమ్మెల్యే శనివారం హైదరాబాద్‌లో కలిశారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించి, ప్రత్యేక నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా వినతి అందజేసి కోరారు. చీఫ్ సెక్రటరీ సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

# రాష్ట్ర మంత్రిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర సింహను రామగుండం ఎమ్మెల్యే హైదరాబాద్‌లో శనివారం కలిశారు. రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కొరత గురించి మంత్రి వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగిన జనాభా, నగర విస్తరణతో ఆసుపత్రి మీద పడుతున్న అధిక భారం దృష్టిలో ఉంచుకొని, ఆసుపత్రి అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ

ఓదెల,ప్రభాతవార్త:



గీత కార్మికుల రక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కవచం కిట్ల శిక్షణ కార్యక్రమం ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో సుల్తానాబాద్ ఎక్సైజ్ అలాగే పెద్దపల్లి బిసి కార్పొరేషన్ అధికారి పర్యవేక్షణలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లుగా జాగిరి అంజి గౌడ్ మూల మల్లేశం గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ గీతా కార్మికులకు శిక్షణ ఇచ్చిన అనంతరం గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కోసం కిట్ ఉపయోగించి తాడిచెట్టు ఎక్కి ప్రమాదం జరగకుండా ఏ విధంగా కాపాడుకోవచ్చును అనే డెమో కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా స్థానిక గీత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గీత కార్మికులకు ఎంతో ఉపయోగంగా ఉందని దీన్ని ఉపయోగించి గీత కార్మికులు తమ ప్రాణాలు పోకుండా కాపాడుకోవచ్చని వీటిని అందించిన ప్రభుత్వానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బీసీ వెల్ఫేర్ అధికారులకు ఎక్సైజ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్ డబ్ల్యు ఓ కీసరి శంకర్ ఎక్సైజ్ ఎస్సై రాజు స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు తోట తిరుపతి గౌడ్ , ఓదెల గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ట్రైనర్లుగా జాగిరి అంజి గౌడ్ , మల్లేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఇతర గీత కార్మిక సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి జయంతి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణల సృష్టికర్తగా భారతదేశంలో పేరు భావించారని కరీంనగర్ జిల్లా పేరు నిలబెట్టారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయిరీ మహేందర్, మినుపాల ప్రకాష్ రావు, దామోదర్ రావు, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, మేకల పోశం తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే విజ్జన్నకు మంత్రి పదవి ఇవ్వాలి.**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్ తదితరులు సీఎం ను కోరారు. పివి జయంతి అనంతరం వారు మాట్లాడుతూ మళ్లీ మంత్రివర్గ విస్తరణ చేపడితే పెద్దపెల్లి ఎమ్మెల్యే విజ్జన్నకు మంత్రి పదవి ఇవ్వాలని వారు పేర్కొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులను అద్భుతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

గత ప్రభుత్వ హయంలో పనులు మాత్రమే మంజూరు

ఈ ప్రభుత్వంలోనే నిధులు విడుదల

రెండు నెలల్లోగా పనులు పూర్తి!!

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** నియోజకవర్గంలో ఏకైక మున్సిపాలిటీ చొప్పదండి పట్టణంలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను అద్భుతంగా పూర్తిచేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తాం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సెంట్రల్ లైటింగ్ పనుల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేవలం పనులు మాత్రమే మంజూరు య్యాయని, నిధులు మంజూరీ కాకపోవడంతో పనులు నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సెంట్రల్ లైటింగ్ పనులకు సంబంధించిన నిధుల మంజూరును యుద్ధ ప్రాతిపదిక న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరి చేయించామన్నారు. నిధుల మంజూరి తోనే పనులు కొనసాగుతున్నాయని, పనుల్లో జాప్యం జరగవద్దని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరగా, నెలన్నర కాలంలోగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. 35 కోట్లతో చేపట్టిన ఈ పనులు సర్వ సుందరంగా పూర్తి చేస్తూ, పనుల్లో నాణ్యతను కొనసాగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో తామే చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. నియోజకవర్గంలో ఏకైక పట్టణం చొప్పదండి పట్టణం పై ప్రత్యేక దృష్టిని నిలపటం జరిగిందని, రాబోయే రోజుల్లో పట్టణంలో పనుల న్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి చొప్పదండి నీ మోడల్ పట్టణంగా తీర్చిదిద్దు తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కొండ గట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునగల రాజేందర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి!! చందు, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్, గుంటి స్వరూప, కడారి శంకర్, మచ్చ రమేష్, తోడేటి డేవిడ్, పెద్ది రాజేందర్, సత్తు శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు...

చొప్పదండి వార్త



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోత్సహించాలి

జగిత్యాల అడిషనల్ కలెక్టర్ లత



**మల్యాల, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు, శనివారం మల్యాల మండలం సర్వపూర్ లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా సంబంధిత లబ్ధిదారులతో మాట్లాడారు, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన చేసుకోవాలని ఇందుకు అధికారులు కూడా వెన్నంటి ఉంటారన్నారు, ఇప్పటికీ పనులు ప్రారంభించిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలన్నారు, అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం సందర్శించి, మండల వ్యాప్తంగా భూభారతి గ్రామసభల ద్వారా ద్వారా వచ్చిన దరఖాస్తులు, అప్లోడ్ విధానాన్ని పరిశీలించారు, కార్యక్రమంలో తహసిల్దార్ వసంత, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తిరుపతి, రాణి, ఎంపీడీవో స్వాతి, ఎన్ పి ఓ ప్రవీణ్ తోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

## బాలుర సంక్షేమ వసతి గృహంలలో వైద్య శిబిరం




**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సంక్షేమ వసతి గృహం లలో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 18 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం లలోని బాలురకు డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి వివరించారు. బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ రత్నకుమారి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం సాజిదా పర్వీన్, ఆశా కార్యకర్త లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ వేణు ను అభినందించిన సిపి

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులను నిర్వర్తిస్తున్న వేణు ను కరీంనగర్ సిపి గౌస్ అలం ప్రత్యేకంగా అభినందించారు కరీంనగర్ కమిషనర్ రెడ్డి పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లో అత్యున్నతంగా విధులను నిర్వర్తించిన వారిని ఆయన ప్రశంస పత్రంతో అభినందించి సన్మానించారు ఈ నేపథ్యంలో చొప్పదండి పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ వేణును ప్రశంస పత్రం అందజేసి అభినందించారు సిఐ ప్రదీప్ కుమార్ ఎస్సై నరేష్ రెడ్డి లు ప్రత్యేకంగా ఆయనను అభినందించారు ఆయన పోలీస్ శాఖలు చేరినప్పటి నుండి ఎన్నో సేవా కార్యక్రమాలను అందించారు చొప్పదండిసిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు




## పివీ సేవలు చరిత్రపుటల్లో చిరస్మరణీయం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహారావు సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని చొప్పదండి ఈ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు భారత దేశ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలను ఆయన అందించాలని అన్నారు దేశాన్ని ఆర్థిక అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పా శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ కొట్టే అశోక్ మునిగాల చందు మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్ ముద్దొస్తాని రంగన్న రాపల్లి ఐలయ్య గుర్రం రమేష్ గౌడ్ పెద్ది శంకర్ నల్లల అఖిల్ మహమ్మద్ జహంగీర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలలో ఉన్న సభ్యులకు ప్రతిష్టాత్మకంగా కల్పించిన ప్రమాద భీమా పథకంలో భాగంగా మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన కట్టెకోల సౌమ్య కరెంట్ షాకుతో మృతి చెందగా తల్లి భాగ్యలక్ష్మి కి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పది లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్వయం సహాయక గ్రూపు మహిళలకు ప్రమాద భీమా పరిహారాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మహిళల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టుతున్నామని ఒక్క రూపాయి తీసుకోకుండా పూర్తిగా లోన్ భీమా,ప్రమాద భీమా స్కీమ్ ను స్త్రీనిది సెర్ప్ ద్వారా అందించుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిది రీజినల్ మేనేజర్ ఎస్.కె మదార్, ఏపీఎం నర్మద, ఏ ఎం సాయి చరణ్, సి సి లు బత్తుల చంద్రనారాయన, మాచర్ల శ్రీనివాస్, పెరుమండ్ల పర్శరములు, మాచర్లలక్ష్మణ్ వి ఓ ఏలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**గంగాధర,ప్రభాత వార్త..**



గంగాధర మండలం మధురానగర్ గ్రామానికి చెందిన విశ్వనాథం శ్రీనివాస్ కుమార్తె అనారోగ్యంతో బాధపడగా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం దాదాపు ఆరు లక్షల రూపాయలు ఖర్చయింది. చికిత్స అనంతరం శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. శ్రీనివాస్ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక శ్రద్ధ వహించి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ.2 లక్షల 40 వేల ఆర్థిక సాయం మంజూరు చేయించారు. శుక్రవారం కరీంనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో శ్రీనివాస్ కు చెక్కును అందజేశారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపాడు.

## ఛానల్ పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** ఛానల్ కార్యాలయం పై దాడి చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి అన్నారు ఈ మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజాస్వామ్యంలో పత్రికలకు ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛ ఉంటుందని అస్వేచ్ఛను హరిస్తేతప్పకుండా ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు బెదిరింపులు దాడులతో మీడియాను కట్టడి చేయలేరని అన్నారు ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఆయన సంఘీభావం తెలిపారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రతి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు యువత పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని శనివారం కళ్యాణ లక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ర్నుద్రగి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అర్హులైన నలుగురికి లబ్ధిదారులకు 4 లక్షల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, 6 లక్షల 66 వేల విలువ గల 19 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, ఏ ఎం సి చైర్మన్ చేలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభాలత, మాజీ ఉపసర్పంచ్ బైరా గంగ మల్లయ్య, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగ నరసయ్య, తర్రె మనోహర్ , పల్లి గంగాధర్, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

చందుర్తి జూన్ 28 ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని సనుగుల మాజీ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్ అన్నారు, చందుర్తి మండలం సనుగుల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజా వ్యతిరేక మూటకట్టుకుందని కావున జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

**- చందుర్తి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి**

చందుర్తి జూన్ 28 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి వినయ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు, ఈనెల 28వ తేదీన కరీంనగర్ వార్త ఎడిషన్ లో ఖి నాడు విద్యార్థులతో కళకళ... నేడు తగ్గిన విద్యార్థుల సంఖ్యఖి చందుర్తి ప్రాథమిక పాఠశాల తీరు ... అనే వార్త కథనం ప్రచురణ కాగా స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ వెంటనే విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని ఆదేశించగా ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి సందర్శించి గత రెండు, మూడు సంవత్సరాలకు సంబంధించిన విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు, అలాగే మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేసి అప్పుడు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా విద్యాధికారి కి అందజేశారు, ప్రత్యేక బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రధానోపాధ్యాయురాలు సుజాతను ఆదేశించారు.

## మూడపల్లి లో సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

చందుర్తి జూన్ 28 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో సిపిఎల్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను చందుర్తి మండల నాయకులు సిరికొండ శ్రీనివాస్, ఈర్లపల్లి రాజు, చిలుక అంజి బాబులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడలతో పాటు అన్నిరంగంలో రాణించాలన్నారు. క్రీడాకారులకు ఈర్లపెల్లి రాజు క్రీడా దుస్తులను అందజేశారు. చిలుక అంజిబాబు మెమొంటోలను సమకూర్చారు, నాయకులు సిరికొండ శ్రీనివాస్ 5000 ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలోని ఆరు జట్లు పాల్గొన్నాయి.

## రాజన్న గోశాలకు పచ్చి గడ్డి వితరణ

చందుర్తి జూన్ 28 ప్రభాత వార్త:



వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలకు చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన నిట్టు రాములు,దొంతినేని రామారావు 2100 కిలోల పచ్చి గడ్డిని శనివారం అందజేశారు, గోశాలలో పశువులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని చలించిన రామారావు, రాములు గడ్డిని వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్,రాజన్న భక్తులు లింగంపేట రైతులు చంద్రశేఖర్ రావు, బోడపట్ల జెలేందర్, ఈగ ప్రవీణ్, రవి, అనిల్, మనోజ్ సహాయ సహకారాలు అందించారు, లింగంపేట ఎంపీటీసీ రమేష్ రావు పలువురిని చైతన్య పరుస్తూ రాజన్న గోశాలకు గడ్డిని తరలిస్తున్నారు, ఇప్పటివరకు 10,000 కిలోల పచ్చిగడ్డిని గోశాలకు తరలించడం జరిగిందన్నారు, ఇంకా పరిసర గ్రామాలలో ఎవరి వద్ద అయిన మిగులు గడ్డి ఉంటే స్వామి వారి కోడెలకు ఇచ్చి పుణ్య కార్యక్రమంలో పాల్గొనాలని రమేష్ రావు పిలుపునిచ్చారు.

## చికిత్స పొందుతూ వికలాంగుడు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఇనుముల ఓదెలు (46) ఈ నెల 11న రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్ ఎంజిఎంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుని కుమారుడు ఇనుముల కుమార్ ముత్తారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత 6 సంవత్సరాల నుంచి తన తండ్రి పక్షవాతం వచ్చి నడవలేని స్థితిలో ఉన్నాడని తెలిపారు. గత 4 నెలల క్రితం ఆరోగ్యం మెరుగు పడిందని, దీంతో పనులు చేసుకునేందుకు 3 చక్రాల బండితో కొనివ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నెల 11న బేగంపేట ఎక్స్ రోడ్డు వద్ద ఓ ఫంక్షన్‌కు తన తల్లిదండ్రులు నిర్మల ఓదెలు 3 చక్రాల వాహనంపై వెళ్లి, తిరిగి వస్తుండగా కాసర్లగడ్డ వద్ద పోల్‌కు ఢీకొట్టారని తెలిపారు. తండ్రికి తలకు, కుడి కాలుకు గాయాలు అయ్యాయని, తల్లికి ముఖంపై గాయాలు అయ్యాయని తెలిపారు. దీంతో వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని, ఈ నెల 15న తన తల్లి డిశ్చార్జ్ అయ్యిందని తెలిపారు. తండ్రి ఆరోగ్య పరిస్థితి కుదుట పడకపోవడంతో వరంగల్ ఎంజిఎంలోనే చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందాడని పేర్కొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభాతవార్త కొనరావుపేట:



కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ డైరెక్టర్ అప్పల నాగభూషణం అన్నారు మండలంలోని నాగారం గ్రామ పారిశుద్ధ కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం తోడ్పడుతుందని గత ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించక కార్మికులు చాలా ఇబ్బంది పడ్డారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పాన రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సైన్ల నాగరాజు కాంగ్రెస్ నాయకులు బాస దేవరాజ్ బాస జనార్ధన్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల ప్రదీప్ మరియు బాస పవన్ లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటాలి సంరక్షించాలి

గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి

ప్రభాతవార్త కొనరావుపేట:



మండలంలోని అన్ని గ్రామంలో గుంతలు తవ్వి మొక్కలు నాటాలని వాటిని సంరక్షి చే బాధ్యత కూడా చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి అన్నారు శనివారం మండలం లోని కనగర్తి మామిడిపల్లి గ్రామాలలో వనమహోత్సవం లో భాగంగా నర్సరీలను సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 10 రోజుల్లో గుంతలు సూచిక ప్రకారం తవ్విమొక్కలు నాటాలని వర్షాకాలం వస్తుందని త్వరలోనే గుంతలు పూర్తయ్యల అధికారులు చూడాలని ఆదేశించారుఆయన వెంట ఎంపీడీఓ శంకర్ రెడ్డి , ఏపీవో శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, గణేష్, కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి, స్వప్న పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని రూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులు చదువు,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష అన్నారు. శనివారం జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని మండలం రామయ్యపల్లి గ్రామంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ రూమ్, కిచెన్, జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించారు.రెసిడెన్షియల్ పాఠశాలలోని రైస్‌స్టాక్,కూరగాయలను తనిఖీ చేసిన కలెక్టర్ నీట్ గా మేయింటేన్ చేస్తున్న సిబ్బందిని అభినందించారు.విద్యార్థులతో కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం



నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంటుంది, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని,విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్పస్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు.విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంతవ్యాయామం చేయాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థికసంస్కరణల ఆద్యుడు పీవీ నరసింహారావు

మంథని రూరల్,ప్రభాతవార్త:



భారతదేశ ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడిగా నిలిచిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు మరువలేనివి ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా శనివారం శివకిరణ్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంతో పాటు మంథని లో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసే ముఖ్యమంత్రిగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్డిఓ సురేష్, సింగిల్ విండోచైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్‌టిఏ సభ్యుడు మంథని సురేష్, విద్యుత్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు శశిభూషణ్ కాచే, మాజీ సర్పంచ్ ఒడ్నల శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణిలో దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



జూలై 9న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 కృషి భవన్, ఎస్‌అండ్‌డి, సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఆయన కార్మికులను కలిశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల కార్మికులకు జరుగుతున్న నష్టాలను, రాబోయే రోజుల్లో గనుల వేలం వల్ల కోల్పోయే ఉద్యోగ భద్రత, జీతభత్యాలు తదితర విషయాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. జూలై 9న జరిగే టోకెన్ సమ్మెను సింగరేణి కార్మికులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని, సమ్మె ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని, సమస్యలు పరిష్కరించబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు అబ్బు శ్రీనివాసరెడ్డి, చంద్రయ్య, మామిడి తిరుపతి, ముసుకుల అనిల్ రెడ్డి, నరేందర్, నరేష్, కమలాకర్ తదితరులున్నారు.

## ఎస్‌హెచ్‌జి మహిళలకు ప్రమాద బీమా చెక్కు అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎస్‌హెచ్‌జి మహిళలకు మంజూరైన ప్రమాద బీమా చెక్కును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు శనివారం అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేష్ అధ్యక్షతన మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరయ్యారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని మహిళ సంఘ సభ్యులు 9 మంది వివిధ కారణాలతో చనిపోగా వారి కుటుంబ సభ్యులకు రూ.34,65,950 చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో మెప్మా మహిళా సంఘ సభ్యులకు ప్రతి సంఘానికి 20 లక్షల రూపాయలు బ్యాంకు లింకేజీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి పట్టణంలోని మెప్మా మహిళా సంఘాలకు 100 కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మనోహర్, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, తహశీల్దార్ రాజయ్య తదితరులున్నారు.

## కార్మికుని కుటుంబానికి రూ.40 లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి

**పిఎస్‌సిడబ్ల్యుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్**

గోదావరిఖని,ప్రభాతవార్త:

పెద్దపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని గోదావరి గెస్ట్ హౌస్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్న చక్రి అనే కుటుంబానికి రూ.40లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని టియుసిఐ అనుబంధ ప్రగతి శీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ కోరారు.గెస్ట్ హౌస్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ సింగరేణి యాజమాన్యం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో ఖాతాలు ఓపెన్ చేయించి ప్రతి నెల వేతనాలు ఇదే బ్యాంకు ద్వారా అమలు అయ్యేటట్టు చర్యలు తీసుకుందని తెలిపారు.ఈ బ్యాంకుతో ఫినివేని యాజమాన్యం ఒప్పందం కూడా చేసుకుందని తెలిపారు.ఈ బ్యాంకులో ఖాతా ఉండి వేతనం తీసుకున్నట్లయితే కాంట్రాక్ట్ కార్మికుడు ప్రమాదంలో మరణించినట్లయితే రూ.40 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింప చేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సిఅండ్ఎండి బలరాం ప్రకటించారని తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారంగా గెస్ట్ హౌస్ కార్మికుడు ప్రమాదంలో మరణించినందున రూ.40 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ఇలాంటి షరతులు లేకుండా వర్తింపజేయాలని బ్యాంకు యాజమాన్యాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

**జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను ఆశాలు జయప్రదం చేయాలి**

**తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సిఐటియు అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో టి.శారద అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ఆశ వర్కర్లకు నష్టాన్ని కలుగజేస్తాయని, చట్టబద్ధ సౌకర్యాలైన కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలకు ఆశ వర్కర్లను దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం 3వేల రూపాయలు పారితోషక మాత్రమే చెల్లిస్తుందని అన్నారు. తక్కువ పారితోషకంతో సరిపోక కుటుంబ పోషణ భారమవుతుందని, పని భారం పెరిగిందని, ఫిక్స్ వేతనం 26,000 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి జరిగే జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.జ్యోతి, జిల్లా అధ్యక్షురాలు టి.శారద, కే.రూప, ఎం.శారద, సునీత, రమ, స్వప్న, కోమల, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రవీందర్, ఆశావ వర్కర్లు తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

గోదావరిని, ప్రభాతవార్త:



ఎన్ఎస్‌యుఐ రామగుండం నియోజక వర్గ అధ్యక్షుడు దాసరి విజయ్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి వేడుకలను గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పీవీ నరసింహ రావు చిత్ర పటానికి కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం రాజీవ్ గాంధీ మరణానంతరం తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎదురైన సమయంలో ఈ దేశాన్ని ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడిన గొప్ప నాయకుడు పీవీ నర్సింహారావు అని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ కార్పొరేటర్లు గట్ల రమేష్, ముస్తఫా, బొమ్మక రాజేష్, నాయిని ఓదెల యాదవ్, కొప్పుల శంకర్, యాకూబ్, దూళికట్ట సతీష్, నజీముద్దీన్, మాలెం మధు, గుండేటి శంకర్, మేకల పోశం, గుంపుల తిరుపతి యాదవ్, యట్టం కృష్ణ, దేవిడ్, ఆడేపు రవి, మిడిదొడ్డి ప్రవీణ్, రఘుపతి రెడ్డి, మనోజ్, రాజ్ కుమార్, రమేష్ గౌడ్ తదితరులున్నారు.

## శ్రీ రాజగోపాల స్వామి భూమి కవులుకు వేలం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలోని శ్రీ రాజగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూములు సర్వే నెంబర్లు 1079,1080,1092 రగ్బా మొత్తం.ఎ 3.26. గుంటల భూమిని 1.7.2025 నుండి 1.5.2026 వరకు భూమిని కవులు చేసుకొనుటకు గాను ఈనెల 30 న శ్రీ రాజగోపాల స్వామి ఆలయంలో భూమి కౌలుకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు ఇందులో పాల్గొనే వారు ముందుగా ధరవతు రూ 10వేల ముందుగా కట్టి ఇందులో పాల్గొనాలని అదే విధంగా గ్రామ ప్రజలు పాల్గొనాలని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం

### ◗ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

విద్యార్థి దత్తత కార్యక్రమం పేరుతో దాతల ద్వారా విరాళాల సేకరించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు , విద్యార్థి దత్తత కార్యక్రమం కన్వీనర్ గొల్లపల్లి గణేష్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థిని విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా,లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బ్యాగులను పంపిణీ చేశారుగణేష్ గత కొన్ని సంవత్సరాలనుండి సోషల్ మీడియా ద్వారా దాతల సహకారంతో నిరుపేద విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఉన్నత చదువుల కోసం ఆర్థికంగా సహకారం అందిస్తున్నారు. అందులో భాగంగా వేసవి సెలవుల్లో సుమారు రూ. 3 లక్షల విరాళాలను సేకరించి వివిధ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులలో 650 మందిని గుర్తించి స్కూల్ బ్యాగులు, పెన్నులను పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్



మాట్లాడుతూ గణేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇంత మంచి కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు గణేష్ తో పాటు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో మంత్రిని అయ్యానని నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో కే రాము, వివిధ మండలాల ఎంఈఓ లు సీతాలక్ష్మి, నాగభూషణం, జమున దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శనివారం భక్తుల రద్దీ అధికంగా పెరిగింది. ఆషాడశుద్ధ తదియ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఉదయం వేళలో పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం తోపాటు అనుబంధ ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్య రావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. దేవాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల సందడి కనిపించింది.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ చాంపియన్‌షిప్‌లో మెడల్ సాధించిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు

### -అభినందనలు తెలిపాన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 11వ తెలంగాణా స్టేట్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భం గా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... శారీరక దృఢతతోపాటు మానసిక స్థైర్యం కూడా అవసరమైన షూటింగ్ స్పోర్ట్స్‌లో విజయం సాధించడం గర్వకారణం అని అన్నారు.రాష్ట్రంలోని పలువురు ప్రతిష్టాత్మక షూటర్ల మధ్య పోటీలో ఈ మెడల్ గెలుచుకోవడం అత్యంత గర్వకారణమైన విషయం అన్నారు. పోలీస్ శాఖలో సేవలందిస్తూ, షూటింగ్ లో ప్రతిభ చాటడం మన సిబ్బందికి ఆదర్శం అని , రానున్న రోజులో షూటింగ్ విబాగంలో మరిన్నీ పథకాలు సాధించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.

## ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి

### -జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత , నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. ఈ రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు.కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలం ను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. సాక్షులను,బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని, బాధితులకు,సాక్షుల కు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని అన్నారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పిపి ల యొక్క సలహాలు సూచనలు స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు.ఈ సమావేశం లో డి సి ఆర్ బి ఎస్ బి,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్ , రఫీక్ ఖాన్ , సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## స్టేట్ హైవే గుర్తించిన ప్రమాద స్థలాలు

### జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి బద్రు నాయక్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో నాలుగు యాక్సిడెంట్లు బ్లాక్ స్పార్ట్సును రాష్ట్ర హైవే గుర్తించిందని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి బద్రు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రోడ్డు రవాణా సంస్థ అధికారి బద్రు నాయక్ మాట్లాడుతూజగిత్యాల జిల్లాలోని స్టేట్ హైవే కరీంనగర్ నుండి రాయపట్నం వరకు 4 బ్లాక్ స్పాట్లను గుర్తించగా అందులో ఒకటి వెల్కటూర్ మండలం స్థలం పెల్లి వద్ద 2 కొత్తపేట బస్టాండ్ వద్ద మూడు రాజారాం పల్లె ఎక్స్ రోడ్డు వద్ద నాలుగు వెల్కటూర్ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రాంతాలను యాక్సిడెంట్ ప్రాంతాలని స్టేట్ హైవే పేర్కొందని తెలిపారు.. ఈ నాలుగు యాక్సిడెంట్లు ప్రాంతాలను రోడ్లు భవనాల శాఖ అధికారులు, పోలీసు అధికారులు, ట్రాన్స్పోర్ట్ రోడ్ సేఫ్టీ అధికారులతో పరిశీలించి, ప్రమాదాల నివారణకై పలు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు

# ధర్మపురి వార్త

## నేడు గొల్లపల్లిలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పర్యటన

గొల్లపల్లి, ప్రభాతవార్త :

సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం గొల్లపల్లిలో పర్యటించనున్నారు.కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని లబ్ధిదారులు ఆదివారం ఉదయం తొమ్మిది గంటల వరకు గొల్లపల్లి గ్రామపంచాయతీ వద్దకు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి కోరారు.

## శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు పృథ్వీరాజ్ యాదవ్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య కుటుంబ సభ్యులను తెలంగాణ క్రాంతిదళ్ వ్యవస్థాపకులు పృథ్వీరాజ్ యాదవ్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు రాక ఇతర ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న శంకరయ్య కు రావలసిన బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో చేసిన పనుల బిల్లులకు మేం బాధ్యులం కాదని ముఖ్యమంత్రి మాట్లాడడం సరైంది కాదన్నారు. పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీలకు అతీతంగా అందరి బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గ్రామాలలో అభివృద్ధి చేసిన పనులకు బిల్లులు రాక ఇప్పటికే చాలామంది తాజా మాజీ సర్పంచ్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఇప్పటికైనా ప్రభుత్వం వారి బిల్లులు మంజూరు చేసి ఆ తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలందర్,ఫాక్స్ చైర్మన్ గందే వేణు మాధవరావు,మాజి జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి,మాజీ సర్పంచ్లు బలభక్తుల కిషన్,పెంచాల వసంతతిరుపతి,మాజీ ఎంపిటిసి గోలీ లక్ష్మీగంగారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బాషు నాయక్,,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ధోనకొండ తిరుపతి,నాయకులు సల్లూరి శోభన్,సజ్జనపు కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుడి నిరక్ష్యంతో బాలిక మృతి

### ఏఎస్పీ చంద్రయ్య వైద్యుడి అరెస్టు

చందుర్తి జూన్ 28 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడు జంగుల సంజీవ్ తేలు కుట్టిన బాలికకు ఇంజక్షన్ వేయడంతో బాలిక మృతికి కారణమయ్యాడని ఏఎస్పీ చంద్రయ్య తెలిపారు, చందుర్తి పోలీస్ స్టేషన్ లో శనివారం రాత్రి ఆర్ఎంపి వైద్యున్ని అరెస్టు చేసి వివరాలు వెల్లడించారు.. ఈనెల 19వ తేదీన కదురిక సరిత ల కూతురు మహాల(9) కిష్టంపేట గ్రామంలో పత్తి చేనులో తల్లిదండ్రులతో ఉండడంతో కాళ్లకు తేలు కుట్టడంతో సమీప గ్రామం జోగాపూర్ కు వెళ్లి ఆర్ఎంపి సంజీవ్ వద్ద ఇంజెక్షన్ వేయించగా ఇంజక్షన్ వికటించడంతో వేములవాడ లో ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని అక్కడ వైద్యులు తెలుపగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం బాలిక మృతి చెందింది, బాలిక మృతికి కారణమైన సంజీవ్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు, ఈ సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై జిల్లెల రమేష్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**
**-ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి కృషి**
**-మంత్రి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానిక ఎంతో కృషి చేస్తుందని మంత్రి లక్ష ్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను మరియు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు. అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ .శనివారం రోజున జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను మరియు కల్యాణ లక్షి షాదీ ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ తెలిపారు. బుగ్గారం మండలం కేంద్రంలో పోచమ్మ ఫంక్షన్ హాల్లో మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ తో పాటు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని వివరించారు. అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని, వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు 191 అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కల్యాణ లక్ష్మి 17 చెక్కులు 1 7 లక్ష ఒకవైతొమ్మిది వందల తొంబై ఏడూ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ హౌసింగ్ పీడీ ప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

# మంథని అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

**-భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం**
**-పారిశ్రామిక వాడ ఏర్పాటు తో స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన**
**-ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:



మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐ.టి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూమంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు రూ.125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, రింగ్ రోడ్డు లో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి, రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకల పెరుగుతాయని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగుతుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు.మంథని పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హక్కులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు మందిని పట్టణంలో జ్యుడీషియల్ క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. మంథని ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చేసి పరిశ్రమలు ఆకర్షించి స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ అడ్వైజరి కమిటీ సభ్యుడు, శశిభూషణ్ కాచే అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్పీల బదిలీలు

## రూరల్ ఏసిపి బదిలీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ ఏసిపి శుభంప్రకాష్ బదిలీ అయ్యారు.శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా రూరల్ ఏసిపి బదిలీ చేసినట్లు తెలుస్తుంది. ఐ పి ఎస్ అధికారి అయిన శుభంప్రకాష్ శిక్షణలో భాగంగా ఏసిపి గా అతిపెద్ద డివిజన్ అయిన కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ ఏసిపి గా పనిచేశారు.బదిలీల్లో భాగంగా ఆయనకు వరంగల్ ఏఎస్పీ గా పోస్టింగ్ ఇచ్చారు.అయితే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో తిరిగి రూరల్ ఏసిపి గా ఎవరికి చోటు కల్పించలేదు.ప్రస్తుతం కమిషనరేట్ లో వెయిటింగ్ లో ఉన్న వారికి అవకాశం కల్పిస్తారా లేక మరిన్ని బదిలీలు జరిగే అవకాశం ఉందని అధికారులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు సిసిఆర్బి ఏసిపి విజయ్ కుమార్ కు కూడా స్థాన చలనం కలిగింది. విజయ్ కుమార్ ను యాదగిరిగుట్ట డిఎస్పీగా అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సిసిఆర్బి ఏసిపి గా హుజురాబాద్ లో పనిచేసే బదిలీ అయిన శ్రీనివాస్ జి కి స్థానం కల్పించగా, టాస్క్ఫోర్స్ ఏసిపిగా సతీష్ కు, సిసిఎస్ ఏసీపీగా నరసింహులు బదిలీలో భాగంగా రానున్నారు.

### ఆగని బెల్టు దందాలు

# తాగుడుకు బానిస అవుతున్న యువత

**-బెల్ట్ షాపులు ఆపేది లేదా?**
**-చూసి చూడనట్టుగా యంత్రాంగం**

ముస్తాబాద్, ప్రభాతవార్త:



పల్లెల్లో బెల్ట్షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. మారుమూల గ్రామాల్లోనూ మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. బెల్ట్ షాపుల దందాపై అధికారులు ఉక్కు పాదం మోపుతామని చెబుతున్న పట్టించు కోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఆదాయంపైనే దృష్టి సారిస్తున్న సంబంధిత అధికారులు పెడదారి పడుతున్న యువముస్తాబాద్ లో, మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నా అధికారులు అరికట్టడం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో బెల్టుషాపుల జోరుతో గ్రామాల్లో జనం బేజారవుతున్నారు. విచ్చలవిడిగా సాగుతున్న మద్యం విక్రయాలతో పల్లెల్లో చిచ్చు రేపుతుంది. సాయంత్రం వేళల్లో తరచూ వివాదాలు, గొడవలు, ఇలా ప్రశాంతంగా ఉండాల్సిన పల్లెలు పట్టు తప్పుతున్నాయి. గతంలో ప్రభుత్వం బెల్టు షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. సంబంధిత అధికారులు సైతం చూసీచూడనట్టు వ్యవహరించడంతో యథేచ్ఛగా బెల్టు దందా కొనసాగుతోంది. ప్రస్తుతం కొందరు అదే వృత్తిగా భావించి బెల్టు దందాపైనే ఆదారపడి విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే బెల్టు షాపులను తొలగిస్తామని చెప్పింది. దీంతో ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల పరిధిలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామానికి 5 నుంచి 8 బెల్టు షాపులు ఉన్నట్లు స్థానికులు చెపుతున్నారు.మొత్తంగా 60 80 వరకు బెల్టు షాపులు ఉన్నట్టు తెలుస్తోంది. బెల్టు షాపులను కిరాణ, కూల్డ్రింక్స్ దుకాణాల పేరిట బెల్టు దందా కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

## వైన్స్ షాపుల నుంచి సరఫరా..

ఆయా గ్రామాల సమీపంలో గల వైన్స్ షాపుల నుంచి యథేచ్ఛగా సరఫరా చేసి దుకాణం మాటున అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. గ్రామాల్లో ఏ సమయంలోనైనా మద్యం లభించడంతో పాటు మందు బాబులకు సకల సౌకర్యాలు కల్పించడంతో అధిక ధరను కూడా లెక్కచేయకుండా మద్యం కొనుగోలు చేస్తూ సేవిస్తున్నారు. నిత్యం తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

## ఎనీ టైం మందు..

బెల్ట్ షాపులన్నీ ఎనీ టైం మందు అనే పద్ధతిలో నడుస్తున్నాయి. మద్యం దుకాణాలు మూసిన తరువాత తెల్లవారు జామున 4 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా మద్యం దొరుకుతోంది. మండల కేంద్రాలు, గ్రామాల్లో తలుపుతట్టి పలానా వాడిని వచ్చాను అంటే ఏ సమయంలోనైనా మద్యం ఇస్తున్నారు. ఇలా వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నా అధికారులు అడపాదడపా దాడులు చేసి కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం మామూలైందని విమర్శలు ఉన్నాయి. కాగా కొన్ని మండలంలో జనావాసాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో రచ్చే సాగుతుంది. అటుగా వెళ్తున్న మహిళలు, ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడతున్నారు. రాత్రి వేళల్లో మందు బాబుల ఆగడాలను భరించలేక పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందు బాబులు బహిరంగానే మూత్ర విసర్జన చేయడం వంటివి చేయడంతో అటుగా వెళ్తున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. బెల్టు షాపులు గ్రామాల్లో తొలగించేలా అధికారులు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వం సైతం ఈ దిశగా ఆలోచన చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.